# తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
అనునిత్యం ప్రజల పక్షం
TELTEL12273
తెలుగు దిన పత్రిక
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
వరంగల్ సంపుటి : 2 సంచిక : 265 సోమవారం 17-02-2025 పేజీలు : 08 వెల : 5
www.telanganamuchatlu.in



విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలవడుతున్న
తెలంగాణ ముచ్చట్లు దిన పత్రికలో
పనిచేయుటకు జిల్లా బ్యూరో , స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గ ఆర్.సి.లు, మండల స్థాయి రిపోర్టర్లుగా
పనిచేయుటకు ఆసక్తి, ఉత్సాహం కలిగిన
యువతి యువకులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
9493669669, 9391230209


## మనం నాటిన విత్తనం..

### నేడు మర్రి చెట్టుగా మారుతోంది: ప్రధాని మోదీ



భారతదేశం ప్రపంచంలో ఆరవ అతిపెద్ద వస్త్ర ఎగుమతిదారుగా ఎదిగిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. 2030 నాటికి రూ.9 లక్షల కోట్లకు పెంచడమే లక్ష్యమన్నారు. మా దృష్టి సాంకేతిక వస్త్ర రంగంపై ఉందన్న ప్రధాని, ఈ రంగంలో భారతదేశం తన ఉనికిని చాటుకుంటోందని అన్నారుభారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారం(ఫిబ్రవరి) న్యూఢిల్లీలోని భారత్ మండపంలో నిర్వహించిన భారత్ టెక్స్ 2025 కు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత్ మండపంలో మనం నాటిన విత్తనం ఇప్పుడు మర్రి చెట్టుగా మారే మార్గంలో ఉందని అన్నారు. భారత్ టెక్స్ ఇప్పుడు ఒక మెగా గ్లోబల్ టెక్స్‌టైల్ ఈవెంట్‌గా మారిందన్నారు. టెక్స్‌టైల్ పరిశ్రమ నాయకులు భాగస్వామ్యం చేసుకోవడానికి, సహకరించుకోవడానికి ఒక వేదికను అందిస్తుంది. ఇక్కడికి వచ్చే ప్రతి వ్యక్తికి స్థానికం నుండి ప్రపంచానికి వెళ్ళే అవకాశం లభిస్తోందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

భారత్ టెక్స్‌టైల్ రంగం ఒక ప్రధాన ప్రపంచ కార్యక్రమంగా మారిందని ప్రధాని మోదీ అన్నారు. 120 కి పైగా దేశాలు ఇందులో పాల్గొంటున్నాయని ప్రధానమంత్రి తెలిపారు. కేవలం రూ.75 కోట్ల పెట్టుబడితో 2,000 మందికి ఉపాధి లభించే అవకాశం ఉన్నందున, బ్యాంకింగ్ రంగం వస్త్ర పరిశ్రమకు మద్దతు అందించాలని ఆయన కోరారు.గత సంవత్సరం భారతదేశ వస్త్ర, దుస్తుల ఎగుమతులు ఏడు శాతం వృద్ధిని నమోదు చేశాయని ప్రధాని మోదీ అన్నారు. ప్రస్తుతం, భారతదేశం ప్రపంచంలో ఆరవ అతిపెద్ద వస్త్ర ఎగుమతిదారుగా ఉంది. 2030 నాటికి ప్రస్తుత రూ.3 లక్షల కోట్ల నుండి రూ.9

2లో

## తెలంగాణ బీజేపీకి కొత్త అధ్యక్షుడు..



తెలంగాణ రాజకీయాల్లో రోజుకో కీలక పరిణామం చోటుచేసుకుంటోంది. ఇటీవల రాష్ట్రంలో నడుస్తోన్న రాజకీయాలు ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. అధికార ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం జోరుగా నడుస్తుండగా.. కులగణన చేసి బీసీలకు న్యాయం చేస్తున్నామంటూ కాంగ్రెస్ పార్టీ చెప్తుంటే, తప్పుల తడకతో జనాలను మోసం చేస్తున్నారంటూ బీఆర్ఎస్ ఆరోపిస్తూ.. ప్రజల్లోకి దూసుకుపోతున్నారు. ఈ నేపథ్యంలోనే.. బీజేపీ పార్టీ కూడా తమ గళాన్ని గట్టిగా వినిపిస్తూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటేందుకు గట్టిగానే ప్రయత్నిస్తోంది. ఇటీవల.. ప్రధాని మోదీ కులానికి సంబంధించి సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తమదైన శైలిలో ఖండిస్తూ.. కమల దళం అందరి దృష్టిని తమవైపు తిప్పుకుంటోంఈ క్రమంలోనే..

2లో

## గురుకులాల్లో వృత్తి విద్యా కోర్సులు ప్రారంభించండి..



హైదరాబాద్, ఫిబ్రవరి 16: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గురుకులాల్లో వృత్తి విద్యా కోర్సులు ప్రవేశపెట్టాలని, స్టడీ సర్కిళ్లను ఉద్యోగ కల్పన కేంద్రాలుగా మార్చాలని ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులకు సూచించారు. 2025-26 బడ్జెట్ ప్రతిపాదనలపై తాజాగా సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ.. గురుకుల విద్యాలయాల్లో రెసిడెన్షియల్ పద్ధతిలో విద్యార్థులు పూర్తిగా అందుబాటులో ఉంటారు. ఈ నేపథ్యంలో వారందరికీ ఒకేషనల్ కోర్సులు ప్రవేశపెడితే ప్రయోజనం ఉంటుందని అధికారులకు తెలిపారు.బీసీ స్టడీ సర్కిళ్లలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ జాబ్ క్యాలెండర్‌ను అనుసరించి శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. డీఎస్సీ, బ్యాంకింగ్ వంటి పరీక్షలపైనా దృష్టి సారించాలని అన్నారు. అంతేకాకుండా రాష్ట్రంలోని సంక్షేమ వసతిగృహాలు, గురుకులాల భవనాలకు అవసరైన మరమ్మతులు, కిటికీలు, ప్రధాన ద్వారాలకు దోమతెరల ఏర్పాటుకు నిధులు కేటాయిస్తామని, అలాగే అద్దె భవనాల బకాయిలు కూడా వెంటనే విడుదల చేస్తామని పేర్కొన్నారు. అనంతరం ఆర్టీసీ ఆస్తులు, నిర్వహణ, ఆదాయ వనరులపై, ఎలక్ట్రిక్ బస్సుల కొనుగోలు, వాటికి ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు వంటి తదితర అంశాలపై చర్చించారు.జేఈఈ మెయిన్ బీఆర్క్/బి ప్లానింగ్ 2025 ప్రాథమిక కీ విడుదల.. త్వరలో ఫలితాలు దేశంలోని ప్రతిష్ఠాత్మక విద్యా

2లో

## ఆంధ్రప్రదేశ్‌పై సంచలన వ్యాఖ్యలు చేసిన కేటీఆర్..



హైదరాబాద్: కృష్ణా నదీ జలాలను ఆంధ్రప్రదేశ్ తన్నుకుపోతున్నా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, కృష్ణా బోర్డు నోరు మెదపడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహించారు. ఏపీ ఇష్టారాజ్యంగా, యథేచ్ఛగా కృష్ణా జలాలను తరలిస్తున్నా రేవంత్ రెడ్డిసర్కార్‌లో చలనం లేదని మండిపడ్డారు. కృష్ణా బోర్డు సైతం చోద్యం చూస్తోంది తప్ప చర్యలకు దిగడం లేదని కేటీఆర్ విమర్శించారు. నాగార్జున సాగర్ కుడి కాలువ ద్వారా గత మూడు నెలలుగా రోజుకు 10 వేల క్యూసెక్కుల సామర్థ్యంతో కృష్ణా జలాలను ఏపీ తరలిస్తోందని కేటీఆర్ ఆరోపించారు. ఇప్పటికే 646 టీఎంసీలను ఏపీ వినియోగించిందని మండిపడ్డారు. ఇంత జరుగుతున్నా కాంగ్రెస్ సర్కార్ నిలువరించడం లేదని మాజీ మంత్రి ధ్వజమెత్తారు. కృష్ణా, గోదావరి నదుల్లోని బొట్టుబొట్టునూ కాపాడి బీడు భూములను సైతం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సస్యశ్యామలం చేశారని కేటీఆర్ కొనియాడారు. కానీ ఇప్పుడు ఏడాది కాలంలోనే పంటపొలాలను కాంగ్రెస్ ఎండబెట్టిందని మండిపడ్డారు. నీళ్లు, నిధులు, నియామకాల్లో న్యాయం కోసం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, అలాంటిది వాటిని ఒక్కొక్కొటిగా రేవంత్ రెడ్డి సర్కార్ గంగలో కలుపుతోందని కేటీఆర్ విమర్శల వర్షం కురిపించారు. రాబోయేది వేసవి కాలమని.. తాగు, సాగునీళ్లకు కష్టకాలమని మాజీ

2లో

## కొత్త ఐఏఎస్, ఐపీఎస్‌లపై సీఎం రేవంత్ అసహనం



సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలు రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్న విషయం తెలిసిందే. ఇటీవల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కులం గురించి చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో ఒక్కసారిగా అగ్గిరాజేసింది. కాగా.. ఇప్పుడు కొందరు ఐఏఎస్, ఐపీఎస్‌ల గురించి అందులోనూ కొత్తగా సెలెక్ట్ అయిన అధికారుల గురించి సీఎం రేవంత్ రెడ్డి చేసిన కామెంట్లు సర్వత్రా చర్చనీయాంశంగా మారాయి. విశ్రాంత ఐఏఎస్ అధికారి గోపాలకృష్ణ రచించిన "లైఫ్ ఆఫ్ ఏ కర్మ యోగి- మెమైర్ ఆఫ్ ఏ సివిల్ సర్వెంట్" పుస్తకావిష్కరణ కార్యక్రమం హైదరాబాద్‌లోని బేగంపేటలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి.. ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల పని తీరు గురించి బహిరంగంగానే అసహనం వ్యక్తం చేశారు.ఎంతో మంది బ్యూరోక్రాట్లు, సివిల్ సర్వెంట్లు తన జీవితాల్లో ఎన్నో త్యాగాలు చేశారని, తమ కుటుంబాల యోగక్షేమాలు కూడా చూసుకోకుండా దేశానికి సేవలందించారని.. అందుకే ఈరోజు దేశం ఇంత బలపడిందని, ఆర్థికంగా నిలదొక్కుతుందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. అయితే.. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు క్షేత్రస్థాయిలో ఎంత తిరిగితే అంత మంచిదని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. కానీ.. ఇప్పుడు వస్తున్న అధికారులు సమాజంలో ఉండే తప్పుడు ప్రాధాన్యతలను రోల్ మోడల్‌గా తీసుకుంటున్నట్టు తనకు అనిపిస్తుందని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. ఈ మధ్య కొత్తగా సెలెక్ట్ అయిన ఐఏఎస్, ఐపీఎస్‌లను తాను చూస్తున్నానని.. ట్రైనింగ్‌లో ఉన్నప్పుడు పోలీస్ స్టేషన్‌లో డ్రెస్ వేసుకుని కూర్చొని.. సివిల్ పంచాయితీలు తెంచేందుకు ప్రయత్నిస్తున్నారని.. ఇది చాలా దురదృష్టకరమని అసహనం వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో పర్యటించాలని అధికారులకు తాను పదే పదే సూచిస్తున్నానని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. కానీ.. ఇప్పటి అధికారులు ఏసీ గదుల నుంచి బయటికి వెళ్లేందుకు ఇష్టపడట్లేదని చెప్పుకొచ్చారు. ఏసీ అనేది ఏమైనా జబ్బేమో తెలియదంటూనే సున్నితంగా చురకలంటించారు రేవంత్. ఐఏఎస్ గానీ, ఏపీఎస్ గానీ జిల్లాలను చూసుకున్నప్పుడు వచ్చే అనుభవమే అన్నింటికంటే గొప్పదని అభిప్రాయపడ్డారు. కానీ ఇప్పుడు.. సిస్టమ్ ఎటు పోతుందో తనకు అర్థం కావట్లేదని.. అందుకు తాను సంతోషంగా లేనని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.

## కేసీఆర్ పాలనలోనే ఆర్థిక వ్యవస్థ కొల్లగొట్టారు: ఈటల రాజేందర్



సిద్దిపేట జిల్లా: పార్లమెంటు ఎన్నికల్లో మూడో సారి నరేంద్ర మోదీ కి ప్రజలు అధికారం కట్టబెట్టారని, ప్రతిపక్షాల తీరు పార్లమెంటు

2లో

## సీతక్క కీలక ప్రకటన




తెలంగాణలో ఎస్టీల కోసం మూడు కొత్త కార్పొరేషన్లు ఏర్పాటు చేయనున్నట్టు మంత్రి సీతక్క కీలక ప్రకటన చేశారు. కొమరం భీం, సేవా లాల్, ఏకలవ్య పేరిట కార్పొరేషన్లను ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. నిర్మల్ జిల్లా బాసరలోని గోదావరి నది ఒడ్డున నిర్వహించిన శ్రీ సంత్ సేవాలాల్ 286వ జయంతి ఉత్సవాలకు మంత్రి సీతక్క హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క ఎస్టీలకు గుడ్ న్యూస్ వినిపించారు. ఎస్టీల కోసం మూడు కార్పొరేషన్లు ఏర్పాటు చేయనున్నట్టు పేర్కొన్నారు. మైదాన ప్రాంతాల్లో సైతం ఐటీడీఏలు ఏర్పాటు చేసి ఆ ప్రాంత గిరిజనులకు అభివృద్ధికి ఫలాలు అందేలా చేస్తామని సీతక్క తెలిపారు. మరోవైపు.. ఎస్టీల కోసం అదనపు ఇండ్లు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరగా ఆయన సానుకూలంగా

2లో

## కులగణన రీ సర్వే షురూ..

తెలంగాణలో కులగణన తప్పుల తడక అంటూ విపక్షాలు, బీసీ , ఎస్సీ ఎస్టీ సంఘాల నుంచి విమర్శలు రావడంతో కాంగ్రెస్ ప్రభుత్వం రీ సర్వే చేపట్టింది. తొలిరోజు రీసర్వేకు మంచి స్పందన వచ్చిందన్నారు అధికారులు. ఈనెల 28వరకు రీసర్వే కొనసాగుతుందని.. కులగణనలో వివరాలు నమోదు చేసుకోనివారంతా ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. రెండోసారి సర్వేకోసం మూడంచెల విధానాన్ని అమలు చేస్తున్నారు అధికారులు. ఆన్ లైన్ తో పాటు ఆఫ్ లైన్ లోనూ వివరాలు సేకరిస్తున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేశారు. ఈ టోల్ ఫ్రీ నెంబర్ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పని చేస్తుంది తెలిపారు.



ఫోన్ చేసిన వారి ఇళ్లకి వెళ్లి ఎన్యుమరేటర్లు వివరాలు నమోదు చేసుకుంటున్నారు. తొలి దశ కులగణనలో పాల్గొననివారు తమ ఆధార్, మొబైల్ నంబర్, అడ్రస్, పోస్టల్ పిన్‌కోడ్ లాంటి వివరాలను కాల్ సెంటర్‌కు అందజేస్తున్నారు. మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సెంటర్స్‌లో వివరాలు నమోదు

2లో

# మనం నాటిన విత్తనం.. నేడు మర్రి చెట్టుగా మారుతోంది: ప్రధాని మోదీ

లక్షల కోట్లకు పెంచడమే మా లక్ష్యం. మా దృష్టి సాంకేతిక వస్త్ర రంగంపై ఉందని, ఈ రంగంలో భారతదేశం తన ఉనికిని చాటుకుంటోందని ఆయన అన్నారు. భారతదేశం అధిక-గ్రేడ్ కార్బన్ ఫైబర్ తయారీ వైపు పయనిస్తోందని, వస్త్ర రంగానికి నైపుణ్యం కలిగిన ప్రతిభావంతుల సమూహాన్ని సృష్టించడానికి కృషి చేస్తోందని ప్రధాన మంత్రి తెలియజేశారు. గత సంవత్సరం భారత్ టాక్స్‌లో చేరిన తర్వాత, కొత్త కొనుగోలుదారులు పెద్ద ఎత్తున దొరికారని, వ్యాపారం విస్తరించిందని కొంతమంది చెప్పారని ఆయన అన్నారు. డిమాండ్ చాలా ఎక్కువగా ఉంది. మేము దానిని తీర్చలేకపోతున్నామన్న ప్రధాని, బ్యాంకింగ్ రంగ సంస్థలు వస్త్ర రంగంలో పెట్టుబడి, ఇతర అంశాలను ప్రోత్సహించాలని సూచించారు. భారత్ టెక్స్ కార్యక్రమంలోని దుస్తుల ద్వారా కూడా సాంస్కృతిక వైవిధ్యం కనిపిస్తుందని ఆయన అన్నారు. ఇదే సరైన సమయంబీ మన వైవిధ్యం, ప్రత్యేకత ఇటువంటి కార్యక్రమాల ద్వారా వస్త్ర పరిశ్రమను విస్తరించడానికి ఒక మాధ్యమంగా మారాలని ప్రధాని మోదీ ఆకాంక్షించారు.

# ఆంధ్రప్రదేశ్‌పై సంచలన వ్యాఖ్యలు చేసిన కేటీఆర్..

మంత్రి కేటీఆర్ చెప్పుకొచ్చారు. అన్నీ తెలిసినా రేవంత్ రెడ్డి మాత్రం గాలిమోటర్‌లో ఢిల్లీ ట్రిప్పులు కొడుతున్నారని మండిపడ్డారు. అలాంటి వ్యక్తులకు అన్నదాతల గోస ఏం తెలుస్తుందని ధ్వజమెత్తారు. కేఆర్ఎంబీ పరిధిలోని త్రీమెన్ కమిటీ దిక్కులేదని.. సాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల్లో నీళ్ల అడుగంటి పొలాలు ఎండుతున్నా నిమ్మకు నీరెత్తినట్లుగా రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. జాగో రైతన్న జాగో.. జాగో తెలంగాణ జాగో.. అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

# కేసీఆర్ పాలనలోనే ఆర్థిక వ్యవస్థ కొల్లగొట్టారు: ఈటల రాజేందర్

లో విచిత్రంగా ఉందని ప్రజానీకం అంతా ఒకటే భావనతో అన్నారని మల్కాజ్ గిరి బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. ఆదివారం సిద్దిపేట జిల్లా, గజ్వేల్ పట్టణంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. దేశం సుభిక్షంగా ఉండాలన్నా, ఆర్థికంగా, బలంగా ఉండాలన్నా, ప్రపంచంలో దేశం సగౌరవంగా ఉండాలంటే మోదీ ప్రధానిగా ఉండాలనేది ప్రజలకు తెలుసునని అన్నారు. ఇటీవల జరిగిన తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్ కు 44 శాతం వస్తే.. బీజేపీకి 30 శాతం ఓట్లు వచ్చాయన్నారు. ఇప్పుడు తెలంగాణలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజలు మోదీని ఆశీర్వదించే విధంగా కనిపిస్తోందని ఈటల రాజేందర్ అన్నారు. ఉపాధ్యాయులకు అండగా కొట్లాడిన పార్టీ బీజేపీ అని, టీచర్ల విషయంలో, మధ్యతరగతి వారి విషయంలో బీజేపీ కృషిచేసిందని పేర్కొన్నారు. నిరుద్యోగ సమస్య దేశంలో నే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా తాండవిస్తోందని, ప్రపంచం లో 11 వ ఆర్థిక వ్యవస్థలో ఉన్న భారత్ మోదీ కృషితో 5 వ స్థానానికి వచ్చిందన్నారు. నిరుద్యోగ సమస్యను సంపూర్ణంగా నిర్మూలించే విధంగా బీజేపీ ప్రభుత్వం బడ్జెట్‌లో రూ. 4 లక్షల కోట్లు పెట్టిందన్నారు. కేంద్ర ప్రభుత్వ పరంగా నిరుద్యోగ యువతకు మేలు జరుగుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రపంచాన్నే శాసించే అమెరికా అధ్యక్షుడు, అమెరికాలో మోదీని సన్మానించిన విషయం చూసామన్నారు. కేసీఆర్ పాలనను ప్రజలు అసహ్యించుకోడానికి 9 సంవత్సరాలు పడితే.. రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రజలు అసహ్యించుకోడానికి 9 నెలలు పట్టిందన్నారు.


# కుక్కల దాడిలో మచ్చల జింక మృతి

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**
కుక్కల దాడిలో మచ్చల జింక మృతి చెందిన సంఘటన పెద్దమందడి మండలం అల్వాల గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామంలోనీ రైతుల పొలంలో ఆదివారం ఉదయం కుక్కల దాడిలో జింక మృతి చెందడం జరిగింది .గ్రామ శివారులో ఉన్నటువంటి సోలార్ కంపెనీ కి సంబంధించిన కార్మికులు చూసి ఫారెస్ట్ సిబ్బందికి సమాచారం ఇవ్వగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మంజుల వారి సిబ్బందిని సెక్షన్ ఆఫీసర్ నరేష్,బీట్ ఆఫీసర్ వంశీ,ని పంపించి సంఘటన స్థలానికి చేరుకొని మృతి చెందిన మచ్చల జింకను పంచనామా చేసి పెద్దమందడి వెటర్నరీ ఆసుపత్రికి తీసుకెళ్లగా జింక కుక్కల దాడిలో మృతి చెందిందని నిర్ధారించారు.
అనంతరం మృతి చెందిన జింక ను ఫారెస్ట్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.రైతులు అడవి జంతువులకు సంబంధించి ఏమైనా సంఘటనలు తెలిస్తే ఫారెస్ట్ సిబ్బందికి



తెలియజేయాలని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మంజుల తెలిపారు.ఈ కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్ నరేష్,బీట్ ఆఫీసర్ వంశీ,ఫారెస్ట్ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన పథకం విధి విధానాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
మధ్యాహ్న భోజన పథకం అమలు మరియు విధి విధానాలను ఆదివారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించబడుతున్న మధ్యాహ్న భోజన పథకం అమలు మరింత మెరుగైన రీతులలో సమర్థవంతంగా నిర్వహించేందుకుగాను కార్యాచరణ పథకాన్ని తయారు చేసే క్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ను ప్రత్యేక పరిశీలన చేసి నివేదికలు సమర్పించాలని కోరిన నేపథ్యంలో క్షేత్రస్థాయిలో మధ్యాహ్నం భోజన పథకం అమలు అయ్యే విధానం పాఠశాలల స్థాయి నుండి హాజరు, రోజువారి హాజరు రిపోర్టుల సమర్పణ మరియు ఎంఈఓ కార్యాలయాల్లో సిద్ధం చేసే బిల్లుల వివరాల గురించి కలెక్టర్ పరిశీలించారు.కొత్తగూడెం విద్యాధికారి కార్యాలయంలో మధ్యాహ్న భోజన పథక లక్ష్యాలు- అమలు విధానాలు- పాఠశాల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఏ విధంగా రిపోర్టులు పంపిస్తున్నారు మరియు బిల్లులు వాటి మంజూరు కు సంబంధించిన పూర్తి వివరాలను విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, కొత్తగూడెం ఎంఈఓ ప్రభు దయాల్ మరియు ఫైనాన్సు అధికారి శ్రీనివాస్ రావు లను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం మధ్యాహ్న భోజన పథకం అమలులో ఉన్న లోపాలను అధిగమిస్తూ మరింత సమర్థవంతంగా ఎలా అమలు చేయాలని విషయం కులంకషంగా చర్చించారు. మధ్యాహ్న భోజన పథకం మెరుగైన రీతుల్లో అమలయ్యేలా, బిల్లులు మరింత వేగంగా మంజూరు అయ్యేలా కార్యాచరణ ప్రణాళికను కలెక్టర్ స్వయంగా రూపొందించారు. ఈ మేరకు కలెక్టర్ మరింత సమర్థవంతంగా మధ్యాహ్న భోజన పథకం అమలు అయ్యేలా ప్రభుత్వానికి తగిన సిఫారసులు చేయనున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బాలాజీ మరియు కార్యాలయ సిబ్బంది మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గురుకులాల్లో వృత్తి విద్యా కోర్సులు ప్రారంభించండి..

సంస్థల్లో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి బీ ఆర్క్, బీ ప్లానింగ్ ప్రవేశాలకు నిర్వహించిన జేఈఈ మెయిన్ సెషన్-1 పేపర్ 2ఏ, 2బి ప్రాథమిక కీని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (%చీూా%) వెలువడింది. ఈ మేరకు ఎన్‌టీఏ ప్రకటన విడుదల చేసింది. పరీక్షలకు హాజరైన అభ్యర్థులు ఫిబ్రవరి 15 నుంచి 16వ తేదీ వరకు అభ్యంతరాలను ఆన్‌లైన్ ద్వారా తెలుపవచ్చని అన్నారు. కాగా జేఈఈ మెయిన్ బీఆర్క్/బి ప్లానింగ్ 2025 జనవరి 30వ తేదీన జరిగిన సంగతి తెలిసిందే. తాజాగా జేఈఈ (మెయిన్) తుది ఫలితాలు విడుదలైనాయి. త్వరలోనే జేఈఈ మెయిన్ బీఆర్క్/బి ప్లానింగ్ ఫలితాలు కూడా వెల్లడికానున్నాయి.

# తెలంగాణ బీజేపీకి కొత్త అధ్యక్షుడు..

తెలంగాణ బీజేపీకి కొత్త అధ్యక్షుడి నియామకం గురించి కీలక ప్రకటన చేసి మరింత ఆసక్తి పెంచారు.. కేంద్ర మంత్రి, ప్రభుత్వం తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి. ఆదివారం (ఫిబ్రవరి 16న) రోజున వరంగల్‌లో పర్యటించిన కిషన్ రెడ్డి.. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణనపై, మోదీపై రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఏ ఒక్క బీసీ సంఘం కూడా కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన సర్వేతో ఏకీభవించట్లేదని కిషన్ రెడ్డి ఆరోపించారు.

# సీతక్క కీలక ప్రకటన

స్పందించారని మంత్రి సీతక్క తెలిపారు. పూర్వీకుల చరిత్రను భవిష్యత్ తరాలకు అందించాలని తెలిపారు. ఈ క్రమంలోనే.. సేవాలాల్ జయంతిని పురస్కరించుకొని బంజారా ఉద్యోగులకు సెలవులు ఇచ్చామని తెలిపారు. అన్ని వర్గాలు వైశమ్యాలు లేకుండా కలిసికట్టుగా ఉండాలని తెలిపారు. 286వ సంత్ సేవాలాల్ జయంతి వేడుకలకు పౌర గాడ్ పీఠాధిపతి బాబుసింగ్ మహరాజ్, ఎంపీ గోడం నగేష్ పలువురు ఎమ్మెల్యేలు, మహారాష్ట్ర మాజీ సీఎం అశోక్ చవాన్ ముఖ్య నాయకులకు సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవ సమితి సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు.మరోవైపు.. శనివారం (ఫిబ్రవరి 15న) రోజున హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని బంజారాభవన్‌లో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న సీతక్క.. బంజారా భాషను అధికారంగా గుర్తించి, రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో పెట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని మంత్రి సీతక్క డిమాండ్ చేశారు. ఈ అంశంపై అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపుతామని సీతక్క తెలిపారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్‌తో పాటు ఐటీడీఏలను కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిందని చెప్పుకొచ్చారు. 286 ఏండ్ల క్రితం జన్మించిన సంతు సేవాలాల్ ఎప్పటికీ చిరస్మరణీయుడేనని, సేవా సిద్ధాంతాలే ఆయనను సజీవంగా నిలుపుతున్నాయని వివరించారు. బంజారాలను సంచార జీవితం నుంచి విముక్తి కల్పించిన మహనీయుడు, బంజారాల స్థిర నివాసం కోసం తండాలు ఏర్పాటు చేసిన గొప్ప వ్యక్తి సేవలాల్ అని మంత్రి కొనియాడారు. జీవితంలో ఎంత ఎత్తుకు ఎదిగినా మూలాలు మరవొద్దని, వేష భాషలను మర్చిపోవద్దని, బంజారా డ్రెస్సులు ధరించాలని సూచించారు. మన జాతి గురించి సగర్వంగా చెప్పుకోవాలని, జాతి ప్రయోజనాలు పొందుతున్నా.. జాతి గురించి చెప్పుకునేందుకు కొందరు ఇబ్బందులు పడుతుంటారని అన్నారు. వచ్చే ఏడాది సేవాలాల్ జయంతి ఉత్సవాన్ని ఎల్ బీ స్టేడియంలో నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరుతామని సీతక్క తెలిపారు.

# కులగణన రీ సర్వే షురూ..

చేసుకుంటున్నారు. ఆ డీటెయిల్స్ ఆధారంగా సర్వే అధికారులే వారి ఇళ్లకు వెళ్లి వివరాలను సేకరిస్తున్నారు. కులగణనపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఏకంగా బీసీ కమిషన్ రంగంలోకి దిగింది. ఛైర్మన్ నిరంజన్ సహా బీసీ కమిషన్ సభ్యులు.. రాపోలు జయప్రకాశ్, సురేందర్ కూడా హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. బీసీ కమిషన్ ఛైర్మన్ చాంద్రాయణగుట్ట కుమ్మరివాడి బస్తీలో తిరిగారు. గతంలో సర్వేలో పాల్గొనని వారి ఇంటికెళ్లి.. కులగణనలో తమ పేర్లు నమోదు చేయించుకోవాలని అవగాహన కల్పించారు.
గతంలో నిర్వహించిన సర్వేలో మొత్తం కోటి 15లక్షల కుటుంబాలకు గాను కోటి 12 లక్షల కుటుంబాలు సర్వేలో పాల్గొన్నాయి కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్‌ఈలో వెల్లడించింది. కులగణనలో పాల్గనని 3లక్షల 56వేల మంది కోసం రెండోసారి సర్వేకు అవకాశం కల్పించింది.కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు..
రేవంత్ రెడ్డి ప్రధాని మోదీ కులంపై చేసిన వ్యాఖ్యలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సంచలన కామెంట్స్ చేశారు. రాహుల్ గాంధీ కులము, మతము జాతి లేనివారంటూ వ్యాఖ్యానించారు. రాహుల్ తల్లి సోనియాగాంధీ క్రిస్టియన్ అని, రాహుల్ గాంధీ తాత ఫిరోజ్‌ఖాన్ గాంధీ.. రాజీవ్ గాంధీ తండ్రి ముస్లిం అయితే రాహుల్ గాంధీ కూడా ముస్లిం అవుతారన్నారు. కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి కామెంట్లకు సంజయ్ కౌంటర్ ఇస్తూ.. తెలంగాణ రాష్ట్రంలో కులం, మతం మీద చర్చ జరుగుతుండటం దురదృష్టకరమన్నారు. 1994లో మోదీ కులాన్ని బీసీగా మార్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. తండ్రి కులమే కొడుకుకు వస్తుందంటున్న కాంగ్రెస్ వాళ్లు సమాధానం చెప్పాలని.. నరేంద్ర మోదీ పక్కా ఇండియన్ అంటూ పేర్కొన్నారు. 10 శాతం ముస్లింలను బీసీలుగా మార్చారు. బీసీలకు ఇచ్చేది 32 శాతమే. 42 శాతం ఎలా అవుతుందన్నారు. లవ్ జిహాదీ, మత మార్పిడిలకు వ్యతిరేకంగా మహారాష్ట్ర తరహాలో తెలంగాణలోనూ చట్టం రావాలన్నారు. హిందూ బీసీలకు 42శాతం ఇస్తే కేంద్రం సహకరిస్తుందంటూ బండి సంజయ్ పేర్కొన్నారు.బీసీలకు రిజర్వేషన్ కల్పించాలన్న చిత్తశుద్ధి కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదన్నారు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి. కాంగ్రెస్ చేసిన కులగణనను ఒక్క కులసంఘం కూడా ఆమోదించలేదని విమర్శించారు.. కాంగ్రెస్ ప్రభుత్వం రెండోసారి కులగణన కూడా చిత్తశుద్ధితో చేయడం లేదంటున్నారు బీఆర్ఎస్ నేతలు. బీసీలకు న్యాయం చేయాలన్న ఉద్దేశం ప్రభుత్వానికి కనిపించడం లేదని ఆరోపించారు.. ఇక ఈ రీ సర్వేతోనైనా కులాల లెక్క తేలుతుందా? స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పిస్తారా అని కులసంఘాలు ప్రశ్నిస్తున్నాయి.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక

# సేవా కార్యక్రమాలు చేయడం వల్ల సమాజానికి స్ఫూర్తిని కలిగిస్తాయి

## మాస్టర్ మైండ్ డెక్కన్ సేవా సంస్థ



పెద్దమందడి ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాల అభివృద్ధిలో భాగంగా హైదరాబాద్ కు చెందిన మాస్టర్ మైండ్ డెక్కన్-20 సేవ సంస్థ వారు 50 టేబుల్స్ రూ. 2,74,000/- విలువ గల బెంచీలను పాఠశాల పిల్లల కోసం డొనేషన్ చేయడం జరిగింది. ఆదివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో రైజింగ్ హాండ్స్ సొసైటీ టీమ్ వారు, మాస్టర్ మైండ్ డెక్కన్-20 సేవ సంస్థ వారిని గౌరవంగా శాలువాలతో సన్మానించి, వారికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు. మాస్టర్ మైండ్ డెక్కన్-20 వారు కొందరు మాట్లాడుతూ..సేవా కార్యక్రమాలు చేయడం వల్ల నైతిక విలువల పెరుగుతాయి,సమాజానికి స్ఫూర్తి కలిగించే విధంగా వినూత్న కార్యక్రమాలను చేపట్టడం చేస్తున్నాము,ప్రతిభవంతులైన విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించడంతో పాటు విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం, కెరీర్ గైడెన్స్ బోధనలు అందిస్తాము అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, పెద్దలు, విద్యార్థులు, యువకులు, రైజింగ్ హాండ్స్ సొసైటీ టీమ్ వారు పాల్గొని విజయవంతం చేశారు.

# సిఓఈ సెట్ విజయవంతం- ప్రిన్సిపాల్ బి పుణ్యవతి



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో తెలంగాణ ముచ్చట్లు:** భద్రాచలం గిరిజన గురుకుల కళాశాలలో ఆదివారం నిర్వహించిన గిరిజన గురుకులాల సిఓఈ ఎంట్రన్స్ పరీక్ష విజయవంతంగా ముగిసింది. ఉభయ ఖమ్మం జిల్లా పరిధిలోని విద్యార్థిని,విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. మొత్తం 395 మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా, 375 మంది పరీక్షలు రాశారని, 20 మంది గైర్హాజరయ్యారని సిఓఈ ఎంట్రన్స్ పరీక్ష చీఫ్ సూపర్డెంట్, భద్రాచలం గిరిజన గురుకుల కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ బి. పుణ్యవతి తెలిపారు. మొత్తం 14 మంది పరీక్షల ఇన్విజిలేటర్లు తమ విధులు నిర్వహించారు. గిరిజన గురుకులాల ప్రాంతీయ సమన్వయ అధికారి, రీజనల్ అబ్జర్వర్ కే.నాగార్జున రావు పరీక్షా కేంద్రాన్ని సందర్శించి వివరాల అడిగి తెలుసుకున్నారు. పరీక్ష సెంటర్ అబ్జర్వర్ గా బి. కృష్ణ వ్యవహరించారు. పరీక్ష ప్రశాంతంగా ముగిసింది.

# 23వ శ్రీ అష్టలక్ష్మి యాగం సందర్భంగా కరపత్రాలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
రాఘవ నిలయం (రెడ్డి సత్రం) నందు మార్చి 12వ తేదీ నుంచి 23వ తేదీ వరకు కూనవరం రోడ్డు పాతగుండాల జాతీయ రహదారి 30 భద్రాచలం నుండి 4 కిలోమీటర్ల దూరంలో రోడ్డు సమీపంలో 23వ శ్రీ అష్టలక్ష్మి యాగం కరపత్రాలను ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన స్థానిక ఎమ్మెల్యే ప్రజా సేవకులు డాక్టర్ తెల్లం వెంకట్రావు మరియు పట్టణ ప్రముఖుల. ఆధ్వర్యంలో ఘనంగా ఆవిష్కరించారు. స్వామీజీ మాట్లాడుతూ లోక కళ్యాణార్థం చేసే ఈ బృహత్తరమైన కార్యక్రమంలో మహిళలు పిల్లలు జంటలు జంటలుగా కుటుంబ సమేతంగా వచ్చి ప్రతిరోజు కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా తెలిసినవారు వారి ద్వారా వారు బంధువులకు కూడా తెలియపరిచేలా చేయాలని ప్రజలని కోరారు మహిళల కొరకు సుమంగళి యాగం. కుంకుమార్చన.. కార్యక్రమం ఉన్నది అలాగే విద్యార్థుల కొరకు హయగ్రీవ యాగం మరియు వారికి ప్రతిమలు ఇవ్వడం జరుగుతుంది అని తెలియజేశారు ప్రతిరోజు కూడా



యజ్ఞం జరిగే సమయంలో అన్న ప్రసాదాన్ని స్వీకరించవచ్చని భక్తులని కోరారు 12 రోజులు కూడా విశేషమైన యజ్ఞం జరుగుతుందని అందులో తమ తమ వంతుగా అక్కడికి విచ్చేసి విశేషమైన సేవలను కూడా అందించవచ్చని అష్టలక్ష్మి అనుగ్రహాన్ని పొందాలని స్వామీజీ తెలియజేశారు ఈ కార్యక్రమంలో శ్రీ అష్టలక్ష్మి పీఠం వ్యవస్థపకాచార్యులు శ్రీ పీతాంబరం రఘునాథ చార్య స్వామి జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ ఎల్ వెంకటేశ్వర్లు ప్రముఖ స్వచ్ఛంద సేవకులు గాదె మాధవరెడ్డి, నక్క భాస్కరరావు. నాయకులు వెంకటరెడ్డి దార బాలాజీ, అష్ట లక్ష్మీ వైభవ దీపిక సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాలి

## మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి




**వనపర్తి ,తెలంగాణ ముచ్చట్లు:**
తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించాలని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి బిఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రానికి కెసిఆర్ చేసిన కృషిని గుర్తు చేసే విధంగా జిల్లా, పట్టణ, మండల, గ్రామ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి ఘనంగా నిర్వహించాలని అన్నారు. కెసిఆర్ జన్మదిన సందర్భంగా కేటీఆర్ పిలుపు మేరకు ప్రతి ఒక్కరూ వృక్షార్చన పేరుతో మొక్కలు నాటి మరో హరితహారం కి శ్రీకారం చుట్టాలని నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ నాయకులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి, జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకోవాలని కోరారు.

# పండితాపురంలో ఘనంగా లింగ మంతుల స్వామికి బోనాల వేడుకలు

## -ఆటపాటలతో సంప్రదాయ నృత్యాలతో మొక్కులు చెల్లించిన కార్యక్రమంలో మల్లిబాబు యాదవ్, వెంకట నరసయ్య, సింహాద్రి యాదవ్

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
కామేపల్లి మండలం పండితాపురంగా, బండిపాడు రాయి గూడెం గ్రామాల యాదవులంతా సమిష్టిగా ప్రతి ఇంటిలో బోనాలు వండుకొని ఆటపాటలతో సాంప్రదాయ నృత్యాలతో, ఆడ మగ వయోభేదం లేకుండా ప్రతి ఒక్కరూ గ్రామ శివారులోని సీత బంధం వాగు దగ్గర ఉన్న లింగమంతుల స్వామి గుడి దగ్గర కు ఊరేగింపుగా వెళ్లి బోనాలు చెల్లించారు. యాదవులు తమ బంధువులను స్నేహితులను పిలుచుకొని ప్రతి ఏటా నిర్వహించే ఈ పండుగ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ కొంత జ్వరం తో ఉన్నప్పటికీ, యాదవులను ఉత్సాహపరుస్తూ పాల్గొన్న ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం దురాజ్ పల్లి లో జరిగే పెద్దగట్టు లింగ మంతుల జాతర ప్రారంభమయ్యే రోజు న ప్రతి ఏటా గంగమ్మని, లింగమంతుల స్వామికి మొక్కులు చెల్లించడం గ్రామంలో అనాదిగా, ఆనవాయితీగా వస్తుందని, ఈ సాంప్రదాయాన్ని తరతరాల నుండి నిర్వహించడం జరుగుతూ ఉందని, మొక్కులు చెల్లించడం జరుగుతుందని, ప్రతి గ్రామం సస్యశ్యామలంగా ఉండాలని, పల్లెలు పచ్చగా కళకళలాడాలని, జల సమృద్ధి మెండుగా ఉండాలని ప్రతి ఒక్కరూ సంతోషంగా హాయిగా గడపాలని కోరుకుని మొక్కుతున్నట్లుగా మల్లి బాబు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమం చాలా పెద్ద ఎత్తున జాతరను తలపిస్తుందని, ఇంత మంచి కార్యక్రమం చేస్తున్నందుకు, గ్రామస్తులను అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ అభినందించారు. ఈ సందర్భంగా గంగమ్మకు, లింగమంతుల స్వామికి ఉమ్మడిగా గొర్రెపోతులు బలి ఇచ్చి మొక్కులు చెల్లించారు. 100 కుటుంబాలకు పైగా ఉన్న యాదవులు, మహిళలు భారీ ఎత్తున పాల్గొని హర్షం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మేకల మల్లికార్జునరావు, చేతుల నాగేశ్వరరావు, బండారు ప్రభాకర్, మొరిమేకల కోటయ్య తుప్పాతి రవికుమార్ , గ్రామ పెద్దలు బానోతు నరసింహ నాయక్, శీలం పుల్లయ్య మేకపోతుల మహేష్, బండి లక్ష్మీనర్సు, భూక్య నాగేంద్రబాబు, బండిపాడు మేకల మల్లికార్జునరావు, కానబోయిన వెంకటనారాయణ అల్లిక బక్కయ్య, చింతల పెద్ద వెంకయ్య, కేతబోయిన రాంబాబు, అరి పిన్ని వెంకటేశ్వర్లు, సోమనబోయిన నాగేశ్వరరావు,చింతల చిన్న వెంకటేశ్వర్లు చింతల వెంకమ్మ, ఎర్రగడ్డ చంద్రయ్య ఎర్రగడ్డ గురవయ్య, కంప సాటి ఉపేందర్ అల్లిక ఉపేందర్ సత్తి చిట్టిబాబు, చిన్నబోయిన సత్యం చిన్నబోయిన వీరబాబు,, సత్తి సైదులు బరిగల లింగయ్య, చిన్నబోయిన కృష్ణ చిన్న బోయిన నాగేశ్వరరావు మేకల కృష్ణ కేతబోయిన లాలయ్య, కానబోయిన బిక్షం మరియు మహిళలు, యువకులు భారీ ఎత్తున పాల్గొన్నారు



# ప్రభుత్వం మారాలనేది ప్రజల కోరిక

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మారాలనేది ప్రజల కోరిక అని మాజీమంత్రి గుంటకండ్ల జగదీషరెడ్డి అన్నారు. కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా మండలంలోని వేపలసింగారంలో మాజీ సర్పంచ్ అన్నెం శిరీషకొండారెడ్డి గ్రామ ప్రజలకు ఉచిత సేవలు అందించేందుకు రూ.3లక్షలతో కొనుగోలుచేసిన అంబులెన్స్‌ను ఆదివారం ప్రారంభించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ 15నెలల కాంగ్రెస్ ప్రభుత్వం అన్నివర్గాల ప్రజలను మోసం చేసిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలుచేయడంలో విఫలమైందన్నారు. ప్రభుత్వం మూర?ంగా, అశాస్త్రీయమైన పద్ధతిలో తెలంగాణలో కులగణన చేసిందన్నారు. 20లక్షల మంది జనాభాను తక్కువ చూపెట్టిందన్నారు. పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి కులగణన పేరుతో రాష్ట్రానికి ద్రోహం చేశారన్నారు. జనాభాను పెంచి నియోజకవర్గాలను పెంచుకోవాల్సి ఉండగా, తక్కువ చేసి చూపించడం వల్ల డీలిమిటేషన్‌లో అన్యాయం జరిగే అవకాశం ఉందన్నారు. కులగణన సందర్భంగా స్వయంగా మంత్రులే సర్వేకు వెళ్ళిన అధికారులపై కుక్కలను వదులుతున్నారని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. సర్వేలో 75 అంశాల ప్రశ్నలను ఎందుకు అడిగారన్నారు. సీఎం మూర?త్వంతో రాష్ట్రం పరువు పోయిందన్నారు. మరోసారి సమగ్ర సర్వే చేయాలన్నారు. ఈ నెల 19న హైద్రాబాద్‌లో నిర్వహించనున్న బీఆర్ఎస్ సమావేశంలో 15 నెలల కాంగ్రెస్ పాలనపై సమరశంఖం పూరిస్తామన్నారు. పార్టీ నేతలకు కేసీఆర్ దిశ, నిర్దేశం చేయనున్నారని తెలిపారు. రైతులు, సమాజానికి 24 గంటల ఉచిత విద్యుత్ అందించిన ఘనత కేసీఆర్‌దే అన్నారు. కరోనా సమయంలో అనేక సేవా కార్యక్రమాలు చేసిన శిరీషకొండారెడ్డి దంపతులను మాజీ మంత్రి జగదీషరెడ్డి అభినందించారు. కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా పార్టీలకు అతీతంగా ప్రజలకు ఉచిత అంబులెన్స్ సేవలు అందించడం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో నాయకులు ఒంటెద్దు నర్సింహారెడ్డి, కొప్పుల సైదిరెడ్డి, రెక్కల శంభిరెడ్డి, సారెడ్డి భాస్కర్‌రెడ్డి, హరిలీల, బ్రహ్మారెడ్డి, నందిరెడ్డి సైదిరెడ్డి, కోటిరెడ్డి అమర్‌గౌడ్, రాంబాబుముదిరాజ్, జక్కుల నాగేశ్వరరావు, శ్రీనివాసరెడ్డి, రాజమోహన్‌రెడ్డి, బిక్షారెడ్డి,, శంకర్, పిచ్చిరెడ్డి, జోజిరెడ్డి, మర్రెడ్డి పాల్గొన్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
అనునిత్యం ప్రజల పక్షం
TELTEL12273
తెలుగు దిన పత్రిక
సోమవారం 17-02- 2024


# జమాతే ఇస్లామ్ హింద్ ఖిల్లా శాఖ ఆధ్వర్యంలో రమజాన్ స్వాగత సభ




**ఖమ్మం బ్యూరో,తెలంగాణ ముచ్చట్లు:** దివ్యఖురాఆన్ బోధనలు మానవాళికి ఇహంలోనూ, పరంలోనూ దారిచూపుతాయని, మంచి, చెడుల విచక్షణ చూపే ఈ గ్రంథం రమజాన్ నెలలో అవతరించిందని అందుకుగాను రమజాన్ నెలకు ప్రాముఖ్యం లభించిందని జమాఅతె ఇస్లామీ హింద్ కేంద్ర డైరెక్టర్ మరియు రాష్ట్ర మాజీ అధ్యక్షులు జనాబ్ హమెద్ మొహమ్మద్ ఖాన్ అన్నారు. రాబోయే రమజాన్ నెలను పురస్కరించుకొని స్థానిక కార్యలయంలో నిర్వహించిన రమజాన్ నెల స్వాగత సమావేశంలో జనాబ్ హమెద్ మొహమ్మద్ ఖాన్ మాట్లాడుతు దివ్యఖురఆన్ సమస్త మానవాళికంతటికి మార్గదర్శక గ్రంధమన్నారు. దైవుని అభిష్టం, మానవుని జీవన విధానం తెలియజేసే పవిత్ర గ్రంధమే దివ్వ ఖురఆర్. ఆల్లాహ్ ఆదేశాలు బోధనలు లోకానికి అందించిన అధ్యాత్మిక సారం. ఖురఆన్ అంటే పఠించే గ్రంధం. ఈ మాసంలో అధికంగా ఖురఆన్ను ఏకాగ్రతతో అర్ధం చేసుకుంటూ పఠించాలి దైనందిన కార్యక్రమాలకు తక్కువ సమయాన్ని కేటాయిస్తు మిగిలిన కాలమంతా దైవనామ స్మరణ, ఖురఆన్ పఠన ఆరాధనల్లో గడపాలని అన్నారు. ప్రకృతి వనరులైన గాలి, నీరు, సూర్యరశ్మి ఏవిధంగా మానవాళి సొంతమో ఖురఆన్ గ్రంధమూ అందరి సొంతమని, ఇది ఏ ఒక్కరి సొత్తూ కాదని ఆయన అన్నారు. రంజాన్ మాసం అందరికి శుభాలు. క్రమశిక్షణ, సహనం, దాతృత్వాల కలయికే రంజాన్ నెల అన్నారు. ఉపవాసాల ప్రత్యేకత, జకాత్ ప్రాముఖ్యత గురించి ముస్లింలకు అవగాహన ఉండాలన్నారు. రంజాన్ నెలలో ఉపవాసం ఉంటు గర్వం, ఈర్ష్య, చాడీలు చెప్పడం, అసత్యాన్ని పలకడం, అసత్యాన్ని ఆచరించడం మాననివారు ఉపవాసం పాటిస్తున్నట్లు కాదన్నారు. అందుకే ప్రతి వ్యక్తి భక్తిశ్రద్ధలతో ఉపవాసం పాటించాలని అన్నారు. రంజాన్ నెలలో ఉపవాసాలు ఉంటూ ఏ విధంగా అయితే సత్కార్యాలు ధానధర్మాలు చేస్తున్నాము మిగతా కాలంలో కూడా అలాగే ఉండాలని అన్నారు. ఈ కార్యాక్రమములో జమాఅతె ఇస్లామీ హింద్ తెలంగాణ రాష్ట్ర మాజి కార్యదర్శి మొహమ్మద్ ఇలియాస్, జిల్లా మాజి అధ్యక్షులు అబ్దుల్ ముజీబ్, జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్ సమి, ఖిల్లా అధ్యక్షులు అబ్దుల్ మలిక్, ఇందిరానగర్ అధ్యక్షులు నిజాముద్దీన్ , ఇస్లాంపేట అధ్యక్షులు అబ్దుల్ సుబుర్, సభ్యులు ఖలిల్ అహ్మద్ ఖాన్, జమీల్ అహ్మద్ ఖాన్, నిహల్ అహ్మద్, యుసూఫ్ షరీఫ్, అబ్దుల్ రజాక్, ఫయాజ్, గౌస్, అక్బర్ మూసా , ఇంతియాజ్, షేక్ హసన్ మియా ,షెక్ ఇలియాస్,షెక్ మలిక్, షెక్ లతీఫ్ తదితరులు పాల్గొన్నారు

# పాలేరు, ఖమ్మం నియోజకవర్గాల్లో మంత్రి పొంగులేటి పర్యటన

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాలేరు, ఖమ్మం నియోజకవర్గాల్లో ఆదివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా కూసుమంచి మండలం నాయకన్ గూడెంలో జరిగిన కందుల లక్ష్మయ్య కుమారుని వివాహానికి, కూసుమంచిలోని ఎస్ఆర్ బ్రదర్స్ ఫంక్షన్ హాల్లో పార్తబోయిన లక్ష్మయ్య కుమారుని వివాహానికి హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించి పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు. నేలకొండపల్లి మండలం అనాసాగరంలో జరిగిన తాటికొండ శ్రీనివాసరావు కుమారుని అన్నప్రాసన వేడుకకు, ఖమ్మం రూరల్ మండలంలోని గుర్రాలపాడులో జరిగిన బుర్ర ఉపేందర్ కుమారుని అన్నప్రాసన వేడుకకు హాజరయ్యారు. చిన్నారులను ఆశీర్వదించారు. రెడ్డిపల్లిలో టెంకటి శ్రీనివాసరావు కుమారుని వివాహానికి, రఘునాథపాలెం మండలం పుటాని తండా గ్రామంలో జరిగిన మూడ్ బాలాజీ కుమార్తె వివాహ రిసెప్షన్ వేడుకకు హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించి పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు. నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని ఆకాంక్షించారు.





# వాసవి మాత విగ్రహాన్ని తొలగించిన దుండగులపై కేసు నమోదు చేయాలి

**తెలంగాణ ముచ్చట్లు :** హైదరాబాద్ లోని బాచుపల్లి ప్రగతి నగర్ లో వాసవి మాత విగ్రహాన్ని తొలగించడాన్ని నిరసిస్తూ ఆదివారం ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు ఓరుగంటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో తుంగతుర్తి మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ఆర్యవైశ్యులు నల్లబ్యాడ్జిలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు తాటికొండ సీతయ్య మాట్లాడుతూ విగ్రహాన్ని తొలగించడం దారుణమని, విగ్రహాన్ని యథావిధిగా ఏర్పాటుచేసి దుండగులను కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో భవనిర్మాణ కమిటీ అధ్యక్షులు పాలవరపు సంతోష్ కోశాధికారి బుద్ధ నాగయ్య మా శెట్టి వెంకన్న ఈగల లక్ష్మయ్య తాళ్లపల్లి సోమన్న తల్లాడ నారాయణ తల్లాడ శ్రీహరి ఓరుగంటి సుభాష్ సోమయ్య



తదితరులు పాల్గొన్నారు.

# సరిహద్దులో మరోసారి బరితెగించిన పాక్

జమ్మూ కాశ్మీర్ సరిహద్దు ప్రాంతంలో పాకిస్తాన్ మరోసారి బరి తెగించింది. ఎల్వోసీ వద్ద కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించిన సంఘటన వెలుగులోకి వచ్చింది. ఆదివారం(ఫిబ్రవరి 16) జమ్మూ కాశ్మీర్లోని పూంచ్ సెక్టార్లోని నియంత్రణ రేఖ వెంబడి భారత పోస్టుపై పాకిస్తాన్ దళాలు కాల్పులు జరిపాయి. ఈ ఘటనలో భద్రతా సిబ్బంది ఎవరూ గాయపడలేదని, కాల్పులకు తగిన సమాధానం ఇచ్చామని భారత సైన్యం తెలిపింది.గుల్పూర్ సెక్టార్లోని భారత ఆర్మీ పోస్ట్పై ఆదివారం ఉదయం 11 గంటల ప్రాంతంలో నియంత్రణ రేఖ వెంబడి అటవీ ప్రాంతం నుంచి కాల్పులు జరిగాయి. పాకిస్తాన్ దాడిలో, దాదాపు 18 రౌండ్ల చిన్న ఆయుధాలతో కాల్పులు జరిగాయి. పాకిస్తాన్ కాల్పులకు ప్రతిగా భారత సైన్యం 60 రౌండ్ల కాల్పులు జరిపింది. ఈ ఎన్కౌంటర్ కొంతకాలం కొనసాగింది. ఆ తర్వాత భారత సైన్యం సున్నితమైన సరిహద్దు ప్రాంతంలో నిఘాను కఠినతరం చేసింది. ఈ క్రమంలో కవ్వింపు చర్యలకు పాల్పడ్డ పాకిస్థాన్కు భారత సైన్యం సరియైన బుద్ధి చెబుతోంది. రావాలాకోట్ కేంద్రంగా పనిచేస్తున్న 2 పాకిస్తాన్ ఆక్రమిత జమ్మూ కాశ్మీర్ (%ూశీజీఖ%) బ్రిగేడ్ ఆధ్వర్యంలోని 24 %ూఖ% బెటాలియన్ నిర్వహిస్తున్న నక్కర్కోట్లోని పాకిస్తాన్ ఫార్వర్డ్ డిఫెన్సివ్ లొకేషన్ (%ఖీణూ%) నుండి కాల్పులు ప్రారంభమయ్యాయి. ఈ కాల్పుల వెనుక పాకిస్తాన్ సైన్యం హస్తం ఉందా లేదా అడవిలో దాక్కున్న ఉగ్రవాదులు చొరబడటానికి అవకాశం కోసం ఎదురు చూస్తున్నారా అనేది ఇంకా స్పష్టంగా తెలియదని భారత ఆర్మీ అధికారులు తెలిపారు.ఇటీవల, జమ్మూ కాశ్మీర్లోని అఖ్నూర్ సెక్టార్లో జరిగిన %×జుణ% పేలుడులో భారత సైన్యానికి చెందిన ఇద్దరు ధైర్య సైనికులు అమరులయ్యారు. ఆర్మీ సైనికులు సరిహద్దులో గస్తీ తిరుగుతున్నప్పుడు ఈ సంఘటన జరిగింది. ఫిబ్రవరి నెల ప్రారంభంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా అధ్యక్షతన జరిగిన ఉన్నత స్థాయి భద్రతా సమీక్ష సమావేశం తర్వాత, ఎల్ఓసి వెంబడి, లోతట్టు ప్రాంతాలలో సైన్యం గస్తీని భద్రతా దళాలు ముమ్మరం చేశాయి. జమ్మూ కాశ్మీర్లో భద్రతా దళాలు చొరబాట్లకు తావు లేకుండా చూసుకోవాలని, ఉగ్రవాదుల పట్ల ఎలాంటి సహనం లేకుండా చూసుకోవాలని హోంమంత్రి ఆదేశించారు.

# యాదవుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుంది

## మాజీ మంత్రివర్యులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి



**తెలంగాణ ముచ్చట్లు ::** యాదవుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని మాజీ మంత్రివర్యులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి, ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో దామోదర్ రెడ్డి నివాసంలో శ్రీ లింగమంతుల స్వామి పెద్దగట్టు జాతర (గొల్ల గట్టు ) పురస్కరించుకొని యాదవులకు బేరీలు, గజ్జెలు, పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అరుణ్ కుమార్, తుంగతుర్తి పట్టణ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు యాదవ్, యూత్ కాంగ్రెస్ నాయకులు వీరబోయిన గంగరాజు యాదవ్, వీరబోయిన మధుసూదన్ యాదవ్, పెద్దబోయిన అజయ్, కొండ రాజు, ఉప్పుల రంగన్న,ఉప్పుల శ్రీనివాస్ యాదవ్, నారాయణదాసు వెంకన్న, మాచర్ల అనిల్, అక్కినపల్లి రాములు, అక్కినపల్లి నరేష్, వీరబోయిన వెంకన్న, మెంతబోయిన వెంకన్న, మెంతబోయిన లింగయ్య , ఉప్పుల లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ స్పిల్వే మరమ్మతులకు శాశ్వత ఏర్పాట్లు

నాగార్జునసాగర్ ప్రాజెక్టు స్పిల్వే మరమ్మతులకు అటూ ఇటూ కదిలే తరహా క్రేన్ను ఏర్పాటు చేయాలని నీటిపారుదల శాఖ అధికారులు నిర్ణయించారు. ఈ మేరకు ఆదివారం టెండర్ నోటిఫికేషన్ విడుదలైంది. అంతర్జాతీయ కంపెనీల నుంచి టెండర్లు ఆహ్వానించారు. మార్చి 7వ తేదీ సాయంత్రం 4 గంటల్లోగా ఆన్లైన్లో టెండర్లు వేయాలని ప్రాజెక్టు ఎస్ఈ శ్రీధర్రావు కోరారు. అంతర్జాతీయ కంపెనీలకు చెందిన కాంట్రాక్టర్లు స్వయంగా సాగర్ ప్రాజెక్ట్ స్పిల్వేను సందర్శించి, మరమ్మతులకు ఎటువంటి క్రేన్ ఉపయోగపడుతుందో చూసుకోవాలని ఆయన సూచించారు. ఇప్పటివరకు సాగర్ ప్రాజెక్టు స్పిల్వే గుంతలను పూడ్చేందుకు టెండర్లను పిలుస్తున్నారు. ఆ తర్వాత స్పిల్వే ముందు భాగంలో రోడ్డు వేయడం, నీటిని ఎత్తిపోయడం వంటి పనులు చేపడుతున్నారు. దీంతో మరమ్మతు పనులు ఆలస్యమవుతున్నాయి. ఇకనుంచి అలా జరగకుండా ఉండేందుకు శాశ్వతంగా కదిలే క్రేన్ను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

తెలంగాణ TELANGANA MUCHATLU
అనునిత్యం ప్రజల పక్షం
TELTEL12273
ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# ఆర్జేసి కృష్ణ ఇంటికిఎం.ఎల్.సి.కవిత



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఖమ్మం నగరానికి వచ్చిన తెలంగాణా జాగృతి అధ్యక్షురాలు, ఎం.ఎల్.సి. కల్వకుంట్ల కవిత బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుండాల కృష్ణ ఆహ్వానం మేరకు ఆయన స్వగృహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కృష్ణ కవితకు బొకే అందించి ఘన స్వాగతం పలికారు. అనంతరం కవిత కు సారే అందించారు. ఈ కార్యక్రమం లో పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రేమతో ఏది పెట్టినా పరమాన్నమే...!



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
జొన్న రొట్టె.... కొరివి పచ్చడి అంటే నాకు ఎంతో ఇష్టం... ప్రేమతో ఏది పెట్టినా అది పరమాన్నమే.... మీ ఆతిధ్యం నాకు సంతోషాన్నిచ్చిందని.... తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. రఘునాథపాలెం మండలం పుటానితండాలో ఆదివారం జరిగిన మూడ్ బాలాజీ కుమార్తె వివాహ రిసెప్షన్ వేడుకకు హాజరైన ఆయన వారి ఆతిథ్యాన్ని స్వీకరించారు. జొన్నరొట్టెలు తింటూ కాసేపు అక్కడి నాయకులతో సరదాగా ముచ్చటించారు.

# మెట్రో సెకండ్ ఫేజ్‌లో సరికొత్త టెక్నాలజీ..

హైదరాబాద్ మెట్రో సెకండ్ ఫేజ్‌లో సరికొత్త టెక్నాలజీ ఆవిష్కరణలకు తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టబోతోంది. మేడ్చల్, శామీర్‌పేట్ కారిడార్ల కొత్త రూపురేఖలు సంతరించుకోబోతున్నాయి. బేగంపేట్ ఎయిర్‌పోర్ట్ సమీపంలో భూగర్భ కారిడార్ నిర్మాణానికి హైదరాబాద్ మెట్రో ప్లాన్ చేస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచనలతో హైదరాబాద్ మెట్రో సారథ్యంలో సాంకేతిక నిపుణులు, అధికారులు కొత్త మెట్రో మార్గాలను రూపొందించేందుకు కసరత్తు ప్రారంభించారు. 23 కిలోమీటర్ల ప్యారడైజ్– మేడ్చల్ కారిడార్, 22కిలో మీటర్ల జేబీఎస్– శామీర్‌పేట్ ప్రతిపాదిత కారిడార్ అలైన్‌మెంట్లకు సంబంధించిన కసరత్తు పూర్తి చేశారు. జేబీఎస్ నుండి మేడ్చల్, జేబీఎస్ నుండి శామీర్ పేట్ మెట్రో కారిడార్ లకు డీపీఆర్ ల తయారీకై అవసరమైన వివిధ రకాల సర్వే పనులు జోరుగా సాగుతున్నాయని హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ మెట్రో లిమిటెడ్ (హెచ్ఏఎంఎల్) ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. డీపీఆర్ ల తయారీకి ముఖ్యంగా మూడు రకాలైన అధ్యయనాలు అవసరమని మెట్రో అధికారులు గుర్తించారు. ట్రాఫిక్ సర్వే, భూసామర్థ్య పరీక్షలు (జియో టెక్నికల్ ఇన్వెస్టిగేషన్), పర్యావరణ ప్రభావ అధ్యయనం (ఎన్విరాన్మెంటల్ ఇంపాక్ట్ అసెస్మెంట్). ట్రాఫిక్ సర్వేకి సంబంధించిన అధ్యయనంలో ఈ కారిడార్ లలో ప్రస్తుతం జరుగుతున్న రోజు వారీ ప్రయాణాల సంఖ్య, భవిష్యత్‌లో జరగబోయే రోజు వారీ ప్రయాణాల అంచనాలు, జంక్షన్ల వద్ద ప్రయాణికులు వివిధ ప్రాంతాలకు తీసుకునే మలుపులు, పాదచార ప్రయాణికుల సంఖ్య, వాహన ప్రయాణాలకు పట్టే సమయం, వాహన ప్రయాణాల్లో ఎంత శాతం మెట్రో రైలుకు మారే అవకాశం, వివిధ మెట్రో స్టేషన్లు ఏర్పాటయ్యే ప్రదేశాల ప్రయాణ సాంద్రత వంటి అనేక అంశాలు మెట్రో అధికారులు పరిశీలిస్తున్నారు. ప్రాజెక్ట్ పర్యావరణ ప్రభావ అధ్యయనంలో ప్రస్తుతం ఈ మార్గాలలో ఉన్న గాలి పరిశుభ్రత, గాలిలో ఉన్న ధూళికణాల శాతం, కాలుష్య కారకాల నిర్ధారణ, శబ్ద కాలుష్యం, నీటి వనరులు, వృక్ష, జంతుజీవాల జీవ వైవిధ్యం, జీవనాధారభ్రుతులపై ప్రాజెక్టు చూపే ప్రభావం వంటి అంశాలు పరిశీలన చేయవలసి ఉంటుందని హెచ్ఏఎంఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. ఇక భూసామర్థ్య పరీక్షల్లో ఈ మార్గాలలో ఉండే వివిధ రకాల మట్టి మరియు రాతి పొరల నమూనాలు, వివిధ నిర్మాణాలకు కావాల్సిన భూ సామర్థ్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. భూగర్భంలో నిక్షిప్తమైన నీటి లెవెల్స్ అంచనాలు, భూకంపాలు ఏర్పడే అవకాశాలు వంటి విషయాలు క్షుణ్ణంగా అధ్యయనం చేసి మెట్రో స్తంభాలు, స్టేషన్లు, ఇతర నిర్మాణాలను ఎంత బలంగా డిజైన్ చేయాలో నిర్ణయిస్తారు. సాధారణంగా ప్రతి అర కిలోమీటర్‌కు ఒక బోర్ హోల్ చొప్పున భూసామర్థ్య పరీక్షల నమూనాలు తీసుకోవడం జరుగుతోంది.

# రూపురేఖలు మారబోతున్న యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనృసింహుడు..!

ప్రధాన ఆలయ దివ్య గోపురం స్వర్ణ తాపడానికి మొత్తం 165 కిలోల బంగారు తాపడానికి రూ.65 కోట్ల వరకు ఖర్చు అవుతుందని అంచనా వేశారు. దాతల నుంచి విరాళాల ద్వారా పదకొండు కిలోల బంగారం, రూ.20 కోట్ల నగదు సమాకూరింది. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో మంత్రులు కొండా సురేఖ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి.. ఆలయ అధికారులతో స్వర్ణ తాపడంపై ఎప్పటికప్పుడు సమీక్షించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆలయ సందర్శన సమయంలో ఆలయ ముఖ్యుల సూచనల మేరకు 68.84 కిలోల బంగారం సరిపోతుందని అధికారులు నిర్ణయించారు.


ఆలయ హుండీల ద్వారా 1300 కిలోల వెండి, నగల రూపంలో వచ్చిన బంగారాన్ని విమాన గోపురం తయారీకి వినియోగించింది. మహాబలిపురంలో రాగి తొడుగులను తయారు చేసి చెన్నైలోని స్మార్ట్ క్రియేషన్స్ కంపెనీ ద్వారా స్వర్ణ కవచాలను ఆలయ గోపురానికి ఏర్పాటు చేశారు. గత ఏడాది దసరా రోజున చేపట్టిన స్వర్ణ తాపడం పనులు పూర్తయ్యాయి. స్వర్ణ తాపడం పనుల కోసం స్వామి వారికి వచ్చిన బంగారం, విరాళం తోపాటు హుండీ ఆదాయాన్ని వెచ్చించారు.

**నానో టెక్నాలజీ.. 50 ఏళ్ల గ్యారంటీ..**

గర్భాలయంపై 49.5 అడుగుల ఎత్తు, 10,857 చదరపు అడుగుల మేర ఉన్న విమానానికి 68 కిలోల బంగారంతో తాపడం పనులు పూర్తి చేశారు. 50.5 అడుగులతో దేశంలోనే అత్యంత ఎత్తయిన పంచతల గోపురంగా నిలుస్తోంది. రాష్ట్రంలో ఇప్పటి వరకు ఏ ఆలయ గోపురానికి స్వర్ణ తాపడం లేదు. నానో టెక్నాలజీతో 24 క్యారెట్ల బంగారం తాపడంతో 50 ఏళ్లపాటు చెక్కుచెదరకుండా ఉండేలా పనులు చేశారు.

**19 నుండి 22 వరకు ప్రత్యేక కార్యక్రమాలు**

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహస్వామి విమానం(గోపురం) స్వర్ణమయం చేసే పనులు పూర్తయ్యాయి. ఫిబ్రవరి 19 నుంచి 23 వరకు స్వర్ణ విమానావిష్కరణ,మహా సంప్రోక్షణకు మహా కుంభాభిషేకం నిర్వహించేందుకు ఆలయ అధికారులు భారీ ఏర్పాట్లు చేశారు. స్వాగత తోరణాలు, విద్యుతీపాలు,



కొండకింద రింగ్ రోడ్డు, గండిచెరువు తదితర ప్రాంతాలు అలంకరించి శోభాయమానం చేశారు. ఐదు రోజుల పాటు నిర్వహించే నారసింహ హోమంకు భారీ ఏర్పాట్లు చేశారు. కుంభాభిషేకానికి ఆలయ ఉత్తర తిరువీధిలో హోమకుండాలను ఏర్పాటు చేశారు.

హోమ గుండాల మధ్యలో స్వామివారిని ఆవాహన చేసి ప్రతిష్టించి యజుర్వేదాలు ఆలపించేందుకు 108 మంది రుత్వికులతో పాటు అదనంగా వంట స్వాములు 15 మందిని ఆహ్వానించారు. ఈ నెల 22 వరకు 60మంది రుత్వికులు లక్ష్మీ, నరసింహ, సుదర్శన, రామాయణం, భాగవతం, మూల మంత్ర హవనాలు, మూల మంత్ర జపాలతో పాటు ఉదయం సాయంత్రం విష్ణు, నరసింహ, రామాయణం, భాగవత పారాయణాలతో పాటు అభిషేకాలు నిర్వహిస్తారు.

**23న స్వర్ణ విమానావిష్కరణ, మహా సంప్రోక్షణ..**

ఫిబ్రవరి 23వ తేదీన ముందుగా దిష్టికుంభం, నైవేద్యం, గుమ్మడికాయ, కొబ్బరికాయ సమర్పించి యాగశాలలో ఏర్పాటు చేసిన మహా కుంభాభిషేకం కలశంతో దివ్య విమాన రాజగోపురం వానమామలై మధుర పీఠాధిపతి రామానుజ జీయర్ స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో పంచకుండాత్మక మహాయాగం నిర్వహించ నున్నారు. ఐదు రోజులపాటు నిర్విఘ్నంగా హోమాలు, జపాలు, అభిషేకాలు చేపట్టిన రుత్వికులు, పారాయణికులు, యాజ్ఞికులు నాలుగు గంటల పాటు శాంతి కల్యాణం నిర్వహిస్తారు.

ఈ మహా క్రతువులో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనేందుకు ఆలయ పాలక మండలి వసతులను ఏర్పాటు చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు భక్తులకు ఉచిత ప్రసాద వితరణ చేస్తామని, బంగారు తొడుగుల కోసం విరాళాలు అందజేసిన దాతలకు ఆహ్వానాలు కూడా పంపామని అధికారులు చెబుతున్నారు. ఎన్నికల కమిషన్ అనుమతిస్తే కార్యక్రమంలో సీఎం రేవంత్ పాల్గొనే అవకాశాలున్నాయని ఆలయ అధికారులు చెబుతున్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఝాన్సీ రెడ్డి



తెలంగాణ ముచ్చట్లు : దేవరుప్పుల మండల కేంద్రంలోని తిరుమల గార్డెన్ లో హాజరై అక్షర గార్డెన్ లో మరియు దేవుని గుట్ట తండా లో రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొన్న పాలకుర్తి ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి పలు వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించారు, పాలకుర్తి ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి సందర్భంగా మాట్లాడుతూ, పలు వివాహాల వేడుకకు హాజరై నూతన వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించడం చాలా సంతోషకరమన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు, గ్రామ పార్టీ నాయకులు, యూత్ నాయకులు, కార్యక్రమంలో, తదితరులు, పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



తెలంగాణ ముచ్చట్లు : దేవరుప్పుల మండలం పెద్దమడూరు గ్రామానికి చెందిన బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గానిపాక చంద్రమ్మ బక్కయ్య వారి కుమారుడు నరేష్ వివాహం ఎంఎన్ఆర్ గార్డెన్ లో అంగరంగ వైభవంగా ఘనంగా జరిగింది. ఈ నూతన వేడుకకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై నూతన వధూవరులను అక్షంతలతో ఆశీర్వదించారు, ఈ కార్యక్రమంలో, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, గ్రామ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, తదితరులు, పాల్గొన్నారు .

# కుకట్ పల్లి TUWJ(H143) నూతన కమిటీ రద్దు..!

## రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ

తెలంగాణ ముచ్చట్లు : %ఖఔజీ (ఎ%143) రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ గారినికలిసి కూకట్పల్లి లో కొంతమంది వారి స్వార్థపూరితంగా వారి సొంత స్వలాబాలకొరకు కూకట్పల్లికి ఏకగ్రీవంగా అందరి సంక్షేమంలో ప్రెసిడెంట్ ని ఎన్నుకున్నారని అబద్ధపు ప్రచారంతో మిమ్మల్ని కలిసి పదవి చేపట్టిన వారెవ్వరూ కూకట్పల్లి ఏ ఒక్క సభ్యులని కలవకుండా, ఎలాంటి సమాచారం ఇవ్వకుండా మిమ్మల్ని కలవడం మాకు ఆశ్చర్యంతో పాటు బాధని కలిగిస్తుందని తెలియచేస్తూ. వెంటనే పూర్తిగా విచారణ జరిపి సబ్యులకు న్యాయం జరిగేలా చూస్తూ.. మొన్నటి నియామక పత్రం రద్దుచేసి అందరి సమక్షంలో ఎన్నికలు జరపాలని కూకట్పల్లి అధ్యక్షుడు చేగురి మహేందర్ తెలిపారు. అనంతరం అల్లం నారాయన సానుకూలంగా స్పందిస్తూ.. నియామకపత్రాన్ని రద్దుచేస్తు.. నేనె స్వయంగా వచ్చి ఒక వారం రోజుల్లో.. అందరి సమక్షంలోనే ఎన్నికలు జరిపి అధ్యక్షున్ని నియమిస్తామని మాట ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో.. ఆనందరావు, నగేష్, బొమ్మ గోపి, చంద్రకాంత్, షబ్బీర్, నాగమణి, అంజిబాబు, ఉపేందర్, చంద్రకాంత్ రెడ్డి, నాగరాజు, రవిందర్ తదితరులు పాల్గొన్నారు.



# హెచ్-సిటీ పనులకు స్థల పరిశీలన చేసిన కమిషనర్ ఇలంబర్తి...



తెలంగాణ ముచ్చట్లు : శేరిలింగంపల్లి జోన్ లో పలు అభివృద్ధి పనులకు ఆదివారం జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి స్థల పరిశీలన చేశారు. ఇంటర్ డిపార్ట్మెంట్ కన్వర్జెన్సీ పర్యటనలో భాగంగా హెచ్ఎండిఎ, వాటర్ వర్క్స్, టియస్ఐఐసి పోలిస్, విద్యుత్ శాఖ అధికారులతో కలిసి పరిశీలన చేసారు. వారితో పాటుగా జోనల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్, ప్రాజెక్టు మెయింటెనెన్స్ ఇంజనీరింగ్ అధికారులతో పలు ప్రాంతాల్లో ప్రతిపాదించిన పనుల స్థల పరిశీలన చేసారు. హెచ్-సిటి ద్వారా ప్రతిపాదించిన ప్లై ఓవర్లు,రోడ్డు విస్తరణతో పాటుగా జంక్షన్ ఇంప్రూవ్మెంట్ పనుల ప్రతిపాదన పనులను ఈ సందర్భంగా పరిశీలించారు. జంక్షన్ వద్ద హెచ్-సిటి ప్రతిపాదన పనుల వద్ద యుటిలిటీ తొలగింపుతో పాటు స్థల సేకరణకు చర్యలు తొందరగా తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సంబంధిత విభాగాల అధికారులతో కలిసి కమిషనర్ బస్సులో ప్రయాణించి ప్రతిపాదిత పనుల వద్ద ఆయా శాఖలకు సంభందించిన యుటిలిటీ విద్యుత్, వాటర్ వర్క్స్, టెలిఫోన్ వైర్లు వెంటనే తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల అధికారులను కోరారు. హెచ్-సిటి పనుల టెండర్ ప్రక్రియ తుది దశలో ఉన్న నేపథ్యంలో పనులను కొనసాగించేందుకు యూటిలిటీలు తొలగింపు చర్యలు ముమ్మరంగా తీసుకోవాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఆయా హెచ్ ఓడి లను కోరారు. రాష్ట్ర ప్రభుత్వం హెచ్-సిటి పనులను ప్రతిష్టాత్మకంగా అమలు చేసే అవకాశం ఉన్న నేపథ్యంలో ఆయా శాఖలు సమన్వయంతో కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని కమిషనర్ అన్నారు. ఈ సందర్భంగా హెచ్-సిటి ద్వారా ప్రతిపాదించిన పనులైన ఖాజాగూడ జంక్షన్, సీపీ ఆఫీస్ గచ్చిబౌలి జంక్షన్, త్రిపుల్ ఐటీ జంక్షన్, విప్రో జంక్షన్, కాంటినెంటల్ జంక్షన్, డిఎల్ఎఫ్ రోడ్డు మజీద్ బండ (బొటానికల్ గార్డెన్), చందానగర్ రైల్వే స్టేషన్, లింగంపల్లి ఫ్లైఓవర్, శ్రీదేవి టాకీస్ గంగారం రోడ్డు, ఆల్విన్ ఎక్స్ రోడ్ తదితర ప్రతిపాదించిన పనుల స్థల పరిశీలన చేసిన జిహెచ్ఎంసి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండిఎ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, రాష్ట్ర పురపాలక శాఖ డిప్యూటీ సెక్రటరీ ప్రియాంక, వాటర్ వర్క్స్ ఎండి అశోక్ రెడ్డి, జాయింట్ సి పీ డెవిస్ చీఫ్ ఇంజనీర్ భాస్కర్ రెడ్డి, టియస్ పి డి సి ఎల్ అధికారులు శేఖర్, పాండ్యన్, జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి, అడిషనల్ కమిషనర్ రఘు ప్రసాద్, వేణు గోపాల్ రెడ్డి, టి యస్ ఐ ఐ సి ఎం డి విష్ణువర్ధన్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్లు, టౌన్ ప్లానింగ్, జోనల్ సి పి, ఏ సి పి, ప్రాజెక్టు ఈ ఈ లు, డిప్యూటీ ఈ ఈ లు తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తాం...



తెలంగాణ ముచ్చట్లు : హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని వైశాలి నగర్ నందు నిర్మిస్తున్న నాల పనులను శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ పరిశీలించారు. నేడు మనం చేసే పనులు రాబోయే తరాలకు మేలు జరిగేలా ఉండలని,నా దృష్టికి వచ్చే ప్రతి అంశాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి ప్రజలకు మంచి జరిగేలా చూస్తానని తెలిపారు,గెలుపోటములకు అతీతంగా ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ,వారి సమస్యల పరిష్కారానికి తన వంతు ప్రయత్నం ఉంటుందని మరో సారి స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో కృష్ణ ముదిరాజ్,బంగారు బాబు, ప్రసాద్ రెడ్డి,విగ్నేశ్వర్ రెడ్డి,కృష్ణ కుమార్,మూర్తి,కన్నారవు, హరిప్రసాద్,కిషోర్, వినయ్, కుమార్,రాహుల్ తదితరులు పాల్గొన్నారు..

# అంగరంగ వైభవంగా హైటెక్స్ లో రాగం వారి వివాహా మహోత్సవం...





తెలంగాణ ముచ్చట్లు : శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ సుజాత యాదవ్ దంపతుల ప్రధమ కుమారుడు రాగం అనిరుద్ యాదవ్, జాగృతి సాయి వివాహం మాదాపూర్ లోని హైటెక్స్ లో అంగరంగ వైభవంగా జరిగింది. ఆదివారం ఉదయం 8.19 నిమిషాలకు ఈ జంట మూడుముళ్ల బంధంతో ఒకటి అయ్యారు. మాదాపూర్ లోని వివాహమహోత్సవ వేడుకకు రాజకీయ నాయకులు ప్రముఖులతో పాటు పారిశ్రామిక వేత్తలు,ఇరుగుపొరుగు రాష్ట్రాల నుంచి ప్రముఖులంతా విచ్చేసారు. పారిశ్రామిక దిగ్గజాలు ఈ వేడుకకు హాజరయ్యారు. రాగం నాగేందర్ యాదవ్ గారు వివాహానికి వచ్చిన ప్రముఖులను అందరినీ పలకరిస్తూ వివాహ వేడుకను అందంగా జరిగేలా చర్యలు చేపట్టారు. ఈ వేడుకకు రాజకీయ ప్రముఖులతో పాటు ఆయన అభిమానుల భారీ సంఖ్య రాకతో సందడి నెలకొంది. వివాహ వేడుకకు రాజకీయ ప్రముఖులు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ , ఎంపి రఘునందన్ రావు , ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి , పిఏసీ చైర్మెన్, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ , ఎంపి అనిల్ కుమార్ రెడ్డి , మాజీ మంత్రి కేటీఆర్ , మాజీ మంత్రి హరీష్ రావు, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ , మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్సీ భూపాల్ రెడ్డి , జిహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయ లక్ష్మి , మాజీ ఎంపి అంజన్ కుమార్ యాదవ్, మాజీ ఎంపి హన్మంత్ రావు ,పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ , ఎంబిసీ ఛైర్మెన్ జెరిపేటి జైపాల్ , మన్నె సతీష్, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి , ఎమ్మెల్యే సునీత లక్ష్మా రెడ్డి , స్పోర్ట్స్ అథారిటీ చైర్ పర్సన్ శివసేన రెడ్డి , తదితర డివిజన్ల వ కార్పొరేటర్లు, ఇతర పోలీస్ డిపార్ట్మెంట్ ఉన్నత అధికారులు పలువురు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# ఇద్దరు పిల్లలకు పురుగు మందు తాగించి.. తల్లి ఆత్మహత్య

భర్త వేధింపులు, మరో మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకోవడాన్ని భరించలేక ఓ వివాహిత తన ఇద్దరు పిల్లలకు పురుగుల మందు తాగించి తానూ తాగి ఆత్మహత్యకు పాల్పడింది. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పిల్లలు మృతి చెందారు. జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం మద్దులపల్లి గ్రామంలో ఈ నెల 13న జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మద్దులపల్లి గ్రామానికి చెందిన కంబాల తిరుపతికి జగిత్యాలకు చెందిన హారిక (30)తో 12 సంవత్సరాల క్రితం వివాహమైంది. వీరికి కుమారుడు కృష్ణంత్ (12), కుమార్తె మయంత్‌లక్ష్మి (10) ఉన్నారు. తిరుపతి వ్యవసాయంతో పాటు ఒగ్గు కథలు చెప్పడానికి వెళుతుండగా, హారిక వ్యవసాయ పనులకు వెళ్తుండేది. ఈ నెల 13న తిరుపతి వేరే గ్రామానికి ఒగ్గు కథ చెప్పడానికి వెళ్లగా, ఇంట్లోనే ఉన్న హారిక పురుగుల మందు తాగి ఇద్దరు పిల్లలకు తాగించి భర్తకు ఫోన్ చేసి తెలిపింది.

తెలంగాణ TELANGANA MUCHATLU
TELTEL12273
ముచ్చట్లు
తెలుగు దిన పత్రిక

# నేడు తాజ్పూర్ గ్రామంలో లో జ్యూట్ బ్యాగుల, పండ్ల పంపిణీ



**తెలంగాణ ముచ్చట్లు :** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలంలోని తాజ్పూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు తాజ్పూర్ గ్రామ ఆపద్బాంధవుడు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామంలో ప్రతి ఇంటికి జ్యూట్ బ్యాగులతో పాటు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీ అధినేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు గ్రామంలో పెద్ద ఎత్తున జరుగుతాయని ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొనాలని మరియు ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థన చేయాలని కోరారు.

# సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా విద్యార్థులకు టాలెంట్ టెస్ట్



**తెలంగాణ ముచ్చట్లు :** పాల్వంచ పట్టణంలోని బాలుర ఆశ్రమ పాఠశాలలో సేవలాల్ ఉద్యోగ సేన రాష్ట్ర కన్వీనర్,%ఋుఖీ% వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్యా బాబులాల్ నాయక్ ఆధ్వర్యంలో పాఠశాల హెచ్ఎం భద్రు నాయక్ అధ్యక్షాతన పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ నిర్వహించి బహుమతులు అందజేయడం జరిగింది. మొదటి బహుమతి డి దీక్షిత్ రెండవ బహుమతి ఎస్ పార్థు గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు గా గ్రీన్ ఎర్త్ సొసైటీ అధ్యక్షులు రమేష్ రాథోడ్ టిఎస్ టిటిఫ్ జనరల్ సెక్రెటరీ బాలకృష్ణ చౌహాన్ సేవాలాల్ సేన జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బద్రు నాయక్ సేవాలాల్ పాల్వంచ మండలాధ్యక్షుడు పరమేష్ నాయక్ పాఠశాల ఉపాధ్యాయులు అనిత సునీత. లక్ష్మణ్ నాయక్ డీలర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# బ్లాక్ డే సందర్భంగా సైనిక గ్రూప్ ద్వారా అన్న ప్రసాద వితరణ చేసిన ప్రసాద్ ముదిరాజ్

**తెలంగాణ ముచ్చట్లు :**
2019 ఫిబ్రవరి 14 పుల్వామా ఉగ్రవాదుల దాడిలో అమరులైన వీర జవాన్లను స్మరించుకుంటూ 2025 ఫిబ్రవరి 14 ను బ్లాక్ డే గా ప్రకటించడం జరిగింది అమరులైన భారత సైనికులను తలుచుకుంటూ సైనిక గ్రూప్ ఫౌండర్స్ అరిగే లోకేష్ ముదిరాజ్,బండారి ప్రసాద్ ముదిరాజ్,కట్టేబోయిన శివకుమార్ యాదవ్,లాటి సాయి కలసి నిన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల మండలం సూరారం పరిధిలో అమరులైన వీర జవాన్లకు కొవ్వొత్తులు,ప్లకార్డులతో నివాళులర్పించి అనంతరం ఆకలితో అలమటిస్తున్న నిరుపేదల ఆకలి తీర్చడం కోసం సైనిక గ్రూప్ ఫౌండర్ బండారి ప్రసాద్ ముదిరాజ్ గారి తండ్రి కీ"శే" బండారి పెద్దనర్సయ్య ముదిరాజ్ జ్ఞాపకార్థంగా సూరారం మల్లారెడ్డి ఆసుపత్రి ఆవరణలో అన్నప్రసాద,నీటి వితరణ కార్యక్రమం చేయడం జరిగింది.అన్నప్రసాదాలు స్వీకరించిన రోగులు సైనిక గ్రూప్ వారిని మెచ్చుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో సైనిక గ్రూప్ ఫౌండర్స్ లోకేష్ ముదిరాజ్,ప్రసాద్ ముదిరాజ్,శివ కుమార్ యాదవ్, లాటి సాయి కుమార్ మరియు గౌస్,నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.



# మతసామరస్యానికి ప్రత్యేకగా... గ్యారా షహీద్ దర్గా రెండు రోజులపాటుఘనంగా ఉర్సు ఉత్సవాలు

**తెలంగాణ ముచ్చట్లు :**
గజ్వేల్ పట్టణంలోని గ్యారా షహీద్ దర్గా మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తు%శీ%ది. కుల మతాలకతీతంగా ఉమ్మడి మెదక్ జిల్లాతో పాటు సమీప ప్రాంతాల ప్రజలు ఈ దర్గాను దర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీగా వస్తోంది. పురాతన కాలంలో కరువు కాటకాదులతో ఈ ప్రాంత ప్రజలు అల్లాడుతూ భయంకరమైన రోగాల భార్యను పడగా, గ్యారా షహీద్ దర్గాలో ప్రార్థనల అనంతరం పరిస్థితి చక్కబడి పాడి పంటలు సమృద్ధిగా పండినట్లు ప్రచారంలో ఉంది. దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఏటా రెండు రోజులు ఉర్సు ఉత్సవాలు నిర్వహిస్తుండగా, అధ్యక్షులు సయ్యద్ మతిన్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. కాగా ఆదివారం గ్యారా షహీద్ దర్గాకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ఇందులో భాగంగానే గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి నేతృత్వంలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరాగా, గంధం, మిఠాయి, కొబ్బరికాయలు తదితర వాటిని ఆయన



ముత్తావలీలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత సామరస్యానికి గ్యారా షహీద్ దర్గా ప్రతీకగా నిలుస్తుందని, మైనార్టీల సంక్షేమానికి తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ అధ్యక్షులు సయ్యద్ మతీన్, మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, నాయకులు సాజిద్ బేగ్, సమీర్, రాములు గౌడ్, డాక్టర్ వహీద్, అజ్గర్, రమేష్ గౌడ్, గుంటుకు శ్రీను, అంజద్, శివారెడ్డి, సందీప్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నర్సి%శీ%హారెడ్డి, అజహర్ తదితరులు పాల్గొన్నారు.

# ఈసారైనా తులం బంగారం ఇస్తారా?-బిఆర్ఎస్ మహిళా నేత రజియా



**తెలంగాణ ముచ్చట్లు :**
కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తారా లేదా? అని బిఆర్ఎస్ మహిళా నాయకురాలు రజియా అన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ఆసరా పెన్షన్ల పథకాలు మాత్రమే అమలవుతున్నాయని, గత ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి కల్యాణ లక్ష్మి తో పాటు తులం బంగారం ఇచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారని కానీ ఇప్పటివరకు ఏ ఒక్క లబ్ధిదారుని కూడా తులం బంగారం ఇవ్వలేదని అంతేకాకుండా ఆసరా పెన్షన్లు గతంలో 2000 ఉంటే అధికారంలోకి వచ్చిన తర్వాత 4,000, వికలాంగులకు 6000 ఇస్తామని అబద్ధాల ఆరు గ్యారెంటీ పథకాల హామీ ఇచ్చి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారన్నారు. రైతుల కష్టాలు తీర్చడం కోసం ప్రాజెక్టులు నిర్మాణం చేసి సాగునీరు అందిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రైతులపై కక్ష సాధింపుతో సాగునీరు ఇవ్వక రైతుల ఆత్మహత్యలకు ఉసిగొల్పుతున్నారని ఆమె ఘాటుగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలను ప్రభుత్వం ఆదుకొని నష్టపరిహారం అందించాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు కోట్లాది రూపాయలతో నియోజకవర్గ అభివృద్ధి కోసం మాజీ సీఎం కేసీఆర్ కృషి చేస్తే సీఎం రేవంత్ రెడ్డి గజ్వేల్ నియోజకవర్గ అభివృద్ధిపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని అధికారంలోకి వచ్చి ఏడాదైనా నియోజకవర్గ అభివృద్ధి కోసం నయా పైసా కూడా విడుదల చేయలేదని ఆమె అన్నారు ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం గజ్వేల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని లేనిపక్షంలో విఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాటానికి సిద్ధమవుతామని బిఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాలు రజియా డిమాండ్ చేశారు.

# రాష్ట్రంలో...కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలను ప్రజలు విశ్వసించడం లేదు

## రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన కేసీఆర్
## ఇచ్చిన హామీలు ఎగ్గొడుతున్న కాంగ్రెస్ సర్కార్
## కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతికి అంతే లేదు
## ఎంపీ ఈటల రాజేందర్ విమర్శ

**తెలంగాణ ముచ్చట్లు :**
రాష్ట్రంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలను ప్రజలు విశ్వసించడం లేదని మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ పేర్కొన్నారు. ఆదివారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ అప్పుల పాలు చేయగా, లబ్ధి పొందిన కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ఎగ్గొడుతోందని ఆరోపించారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను కొల్లగొట్టడంతో చేసిన పనులకు బిల్లులు రాక ఇబ్బందులు పడి చివరకు ఆత్మహత్యలు కూడా చేసుకున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. హామీల అమలు పేరుతో ప్రజలను మభ్యపెడుతూ కేసీఅర్ చివరి వరకు పాలన చేయగా, అలాగే ఆయన పార్టీకి బీసీ అనే పదం ఎత్తే అర్హత లేదని ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బీసీలు అన్ని రంగాల్లో నిర్లక్ష్యానికి గురికాగా, చివరకు వారిని అణగ ద్రొక్కుతూ అధికారం కూడా ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కెసిఆర్ హయాంలో కేవలం అధికారం నలుగురికే పరిమితం కాగా, అందరూ ఉత్సవ విగ్రహాలేనని విమర్శించారు. ముఖ్యంగా రాష్ట్రంతో పాటు దేశవ్యాప్తంగా ప్రజలు ప్రధాని నరేంద్ర మోడీకి అండగా నిలువగా, ప్రతిపక్ష పార్టీలు మాత్రం జీర్ణించుకోలేక విచిత్రంగా వ్యవహరిస్తున్నట్లు చెప్పారు. ప్రజానీకం అంతా ఒకటే భావనతో ఉండగా, దేశం సుభిక్షంగా ఉండాలన్నా, ఆర్థికంగా పరిపుష్టం కావాలన్నా, ప్రపంచంలో తిరుగులేని శక్తిగా ఎదగాలన్నా, దేశ ప్రజలు ఆత్మగౌరవం బ్రతకాలన్నా దేశానికి ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వం అవసరమని ప్రజలు గుర్తిస్తున్నట్లు తెలిపారు. అలాగే రాష్ట్రంలో బిజెపి బలోపేతం అవుతుండగా, 30 శాతం ఓట్లతో ముందున్నట్లు గుర్తు



చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో సైతం బిజెపి ఘనవిజయాలు సాధించనున్నట్లు స్పష్టమైన సంకేతాలు వస్తుండగా, అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్న బిజెపిని రాష్ట్రంలో అధికారంలోకి తేవడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు శ్రమించాలని కోరారు. కెసిఆర్ తొమ్మిదేళ్ల పాలనను ప్రజలు అసహ్యించుకోగా, రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ తొమ్మిది నెలల్లోనే అధోగతికి చేరుకుందని విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోడీపై సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు సిగ్గుచేటు కాగా, కేంద్రంలో 30 మందికి పైగా బిసి మంత్రులు ఉన్నట్లు చెప్పారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారతదేశం ఐదవ స్థానానికి చేరుకోగా, ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో త్వరలోనే ప్రపంచాన్ని శాసించేస్తాయికి భారత్ ఎదగనున్నట్లు తెలిపారు. అంతేకాకుండా కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి అంతులేకుండా పోగా, బిఆర్ఎస్ కు ఏటీఎంలా మారిందని వివరించారు. ఈ కార్యక్రమంలో నేతలు మోహన్ రెడ్డి, టేకులపల్లి రా%శీ%రెడ్డి, సింగం సత్తయ్య, జస్వంత్ రెడ్డి, ఎల్లు రా%శీ%రెడ్డి, శ్రీనివాస్, ఎల్క%శీ%టి సురేష్, మనోహర్ యాదవ్, టేకులపల్లి బాల్రెడ్డి, పంజాల వెంకట్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజమౌళి రూల్స్



సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం రాజమౌళి దర్శకత్వంలో సినిమా చేస్తున్న విషయం తెలిసిందే.. గుంటూరు కారం తర్వాత మహేష్ బాబు చేస్తున్నసినిమా కావడంతో ఈ సినిమా పై భారీ అంచనాలు నెలకొన్నాయి. మహేష్ సినిమాను పాన్ వరల్డ్ మూవీగా తెరకెక్కిస్తున్నారు. ఆఫ్రికన్ అడవుల నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కుతోందని తెలుస్తోంది. ఇప్పటికే ఈ మూవీ కథను కూడా సిద్ధం చేశారు స్టార్ రైటర్ విజయేంద్రప్రసాద్. ట్రిపుల్ ఆర్ సినిమా కంటే ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా హాలీవుడ్ రేంజ్ లో రూపొందించనున్నారని టాక్. దీంతో ఎస్ఎస్ఎంబీ 29 ప్రాజెక్ట్ పై భారీ హైప్ నెలకొంది. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ఎప్పుడెప్పుడు స్టార్ట్ అవుతుంది..? ఎప్పుడు అప్డేట్స్ ఇస్తారంటూ ఎంతో క్యూరియాసిటీగా వెయిట్ చేస్తున్నారు ఫ్యాన్స్.జక్కన్న, మహేష్ ప్రాజెక్ట్ పై ఇంట్రెస్టింగ్ అప్డేట్ నెట్టింట చక్కర్లు కొడుతుంది. ఇటీవలే ఈ సినిమా షూటింగ్ ను ప్రారంభించారు. ఈ సినిమాను దుర్గా ఆర్ట్స్ పై కెఎల్ నారాయణ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. ఆ మధ్య హైదరాబాద్ లోని రాజమౌళి మూవీ షూటింగ్ జరిగింది.

ఇదిలా ఉంటే.. ఇప్పటివరకు ఈ సినిమాకు సంబంధించి ఎలాంటి అప్డేట్ రాలేదు. ఆఫ్రికన్ అడవుల నేపథ్యంలో రాబోయే ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇక ఇందులో మహేష్ సరసన బాలీవుడ్ బ్యూటీ ప్రియాంక చోప్రా నటించనుందని తెలుస్తుంది. అలాగే హాలీవుడ్ ఫేమస్ యాక్టర్స్ ఇందులో కనిపించనున్నారట. ఇదిలా ఉంటే ఈ మూవీ షూటింగ్ కు సంబందించిన ఓ అప్డేట్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. షూటింగ్ కు ప్లాసిటిక్ బాటిల్స్ ను అనుమతించడం లేదట. మహేష్ బాబుతో సహా అందరికి ఈ కండీషన్ వర్తిస్తుందట. ఈ సినిమా షూటింగ్ ను దాదాపు 1000మందితో ప్లాన్ చేస్తున్నారట. అయితే ఎక్కడ ప్లాస్టిక్ బాటిల్స్ వాడకూడదని, గాజు సీసాలను మాత్రమే వాడాలని సూచించారట జక్కన్న. అలాగే ప్లాస్టిక్ వస్తువులను కూడా తప్పనిసరి పరిస్థితుల్లోనే వాడలని చెప్పారట. కీరవాణి సతీమణి వల్లి ఇచ్చిన ఐడియా ప్రకారం ఈ నిర్ణయం తీసుకున్నారట. దీని వల్ల పర్యావరణ పరిరక్షణకు సహాయపడినట్లు అవుతుందని భావిస్తున్నారు.




## ముంబై ఇండియన్స్ మ్యాచ్‌ల పూర్తి షెడ్యూల్ ఇదిగో

బీసీసీఐ రిలీజ్ చేసిన షెడ్యూల్ ప్రకారం సీజన్ ప్రారంభ మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ కోల్‌కతా తో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తలపడనుంది. మార్చి 22న ఈ మ్యాచ్ జరగనుంది. ఆ తర్వాత అంటే ఫిబ్రవరి 23న ఐపీఎల్ లో ది మోస్ట్ సక్సెస్ ఫుల్ టీమ్స్ అయిన ముంబై, చెన్నై జట్లు తలపడనున్నాయి. ఇప్పటికే ఐదు సార్లు ఐపీఎల్ ట్రోఫీని సొంతం చేసుకున్న ఈ ఇరు జట్లు ఇప్పుడు ఆరో టైటిల్ పై కన్నేశాయి. కాబట్టి ఈ మ్యాచ్ హోరా హోరీ పోరు ఖాయమనిపిస్తోంది. కాగా గత సీజన్ లో పేలవమైన ఆటతీరుతో అభిమానులను నిరాశ పరిచింది ముంబై ఇండియన్స్. అందుకే ఈ సారి టైటిల్ గెలవాలన్న కసితో మైదానంలోకి అడుగు పెట్టనుంది. ముంబై మ్యాచ్ ల విషయానికి వస్తే.. ఈ 18వ సీజన్‌లో హార్దిక్ సేన 5 జట్లతో చెరో 2 మ్యాచ్‌లు ఆడనుంది. మరో 4 జట్లతో ఒక్కొక్క మ్యాచ్ ఆడనుంది. చెన్నై, హైదరాబాద్, గుజరాత్ ఢిల్లీ, లక్నోతో చెరో 2 మ్యాచ్‌లు ఆడనుంది ముంబై. అదే సమయంలో రాజస్థాన్, పంజాబ్, బెంగళూరు, కోల్‌కతాతో ఒక్కొక్క మ్యాచ్ లో తలడనుంది. ఇక మొత్తం 14 మ్యాచ్‌లలో 7 మ్యాచ్‌లను సొంత మైదానంలో ఆడనుండగా, మిగిలిన 7 మ్యాచ్‌లను ఇతర నగరాల్లో ఆడనుంది.కాగా ఐపీఎల్ మెగా వేలానికి ముందు ముంబై ఇండియన్స్ మొత్తం 5 మంది ఆటగాళ్లను రిటైన్ చేసుకుంది. ఆ తరువాత %=ువీ% ద్వారా మెగా వేలం నుంచి ఒక ఆటగాడిని కొనుగోలు చేసింది. ఆతర్వాత వేలం ద్వారా 17 మంది కొత్త ఆటగాళ్లను కొనుగోలు చేసింది.ముంబై ఇండియన్స్ రిటైన్ చేసుకున్నప్లేయర్లు..జస్ప్రీత్ బుమ్రా (18 కోట్లు), హార్దిక్ పాండ్యా (16.35 కోట్లు), సూర్యకుమార్ యాదవ్ (16.35 కోట్లు), రోహిత్ శర్మ (16.30 కోట్లు), తిలక్ వర్మ (8 కోట్లు)

ఐపీఎల్ 2025 మెగా వేలం లో ముంబై కొనుగోలు చేసిన ఆటగాళ్లు:


ట్రెంట్ బౌల్ట్ (12.5 కోట్లు), దీపక్ చాహర్ (9.25 కోట్లు), విల్ జాక్స్ (5.25 కోట్లు), నమన్ ధీర్ (5.25 కోట్లు) (%=ువీ%), ముజీబ్ ఉర్ రెహమాన్ (గాయపడిన అల్లా గజన్‌ఫర్ స్థానంలో), మిచెల్ సాంట్నర్ (2 కోట్లు), ర్యాన్ రికెల్టన్ (1 కోటి), లిజాద్ విలియమ్స్ (75 లక్షలు), రీస్ టోప్లీ (75 లక్షలు), రాబిన్ మింజ్ (65 లక్షలు), కర్ణ్ శర్మ (50 లక్షలు), విఘ్నేష్ పుత్తూర్ (30 లక్షలు), అర్జున్ టెండూల్కర్ (30 లక్షలు), బెవాన్ జాకబ్స్ (30 లక్షలు), వి. సత్యనారాయణ (30 లక్షలు), రాజ్ అంగద్ బావా (30 లక్షలు), కెఎల్ శ్రీజీత్ (30 లక్షలు), అశ్వని కుమార్ (30 లక్షలు)




# మీరు ఇయర్‌ఫోన్స్ వాడుతున్నారా..?

ఇయర్‌ఫోన్స్ అధికంగా వినడం వినికిడికి తీవ్రమైన హానిని కలిగించవచ్చుట. వైద్య నిపుణుల ప్రకారం.. ఎక్కువ శబ్దంతో ఇయర్‌ఫోన్స్ వినడం, శబ్ద కాలుష్యం, బహుళ కాలంలో వినికిడి నష్టానికి దారితీస్తుందట. అదనంగా ఇయర్‌ఫోన్ ఉపయోగం వల్ల చెవిలో ఇన్ఫెక్షన్లు, తలనొప్పి సమస్యలు కూడా ఉత్పన్నమవుతాయి. మరీన్ని హాని కలిగించే సమస్యల గురించి తెలుసుకుందాం.హై వాల్యూమ్ తో సమస్యలు

ఎక్కువసేపు ఎక్కువ వాల్యూమ్‌లో వినడం వల్ల చెవిలోని సున్నితమైన కణాలకు హాని కలుగుతుంది. ఈ కణాలు ధ్వని తరంగాలను విద్యుత్ సంకేతాలుగా మారుస్తాయి. బిగ్గరగా ఉండే ధ్వని వినికిడిని తగ్గిస్తుంది. చెవి కాలువలో అమరే ఇయర్‌ఫోన్‌లు మరింత ప్రమాదకరమైనవి. ఎందుకంటే అవి చెవి డ్రమ్ము చేరే ధ్వనిని పెంచుతాయి.



ఇది చివరికి వినికిడిని తగ్గిస్తుంది. నాయిస్-కాన్సిలింగ్‌నాయిస్-కాన్సిలింగ్ ఇయర్‌ఫోన్‌లు చుట్టూ ఉన్న శబ్దాన్ని తగ్గించి మంచి అనుభూతిని అందిస్తాయి. కానీ వీటిని ఎక్కువగా ఉపయోగించడం ప్రమాదకరం అని వైద్యులు చెబుతున్నారు. వీటితో పాటలు వినేటప్పుడు వాల్యూమ్ ఎక్కువ పెడతారు. దీనివల్ల వినికిడి దెబ్బతింటుంది. అంతేకాదు చుట్టూ ఉన్న సాధారణ శబ్దాలు కూడా వినిపించకపోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది.పరిశుభ్రత సమస్యలుఇయర్‌ఫోన్‌లను క్రమం తప్పకుండా ఉపయోగించడం వల్ల చెవి కాలువలో తేమ, బ్యాక్టీరియా పేరుకుపోతాయి. దీని వల్ల చెవి ఇన్ఫెక్షన్లు వస్తాయి. తాత్కాలికంగా వినికిడి తగ్గిపోతుంది. కొన్నిసార్లు తీవ్రమైన ఇన్ఫెక్షన్, నొప్పి కూడా వస్తాయి. ఇయర్‌ఫోన్‌లను ఇతరులతో పంచుకోవడం వల్ల ఇన్ఫెక్షన్ వచ్చే అవకాశాలు మరింత పెరుగుతాయి. చెవిలో గులిమిసాధారణంగా గులిమి చెవి కాలువను శుభ్రపరుస్తుంది. కానీ ఇయర్‌ఫోన్‌లను నిరంతరం ఉపయోగించడం వల్ల గులిమి చెవి కాలువలోకి వెళ్ళిపోతుంది. దీనివల్ల ధ్వని మఫుల్ అవుతుంది. ఎక్కువ గులిమి ఉత్పత్తి చేసే వ్యక్తులు ఇయర్‌ఫోన్‌లు ఎక్కువగా ఉపయోగిస్తే ఈ పరిస్థితికి గురయ్యే అవకాశం ఉంది.చెవిలో రింగింగ్‌కొన్ని సందర్భాలలో ఎక్కువ వాల్యూమ్‌లో ఇయర్‌ఫోన్‌లను ఉపయోగించడం వల్ల టిన్నిటస్ లేదా చెవిలో రింగింగ్ శబ్దాలు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. ఇది శాశ్వత వినికిడి నష్టానికి దారితీస్తుంది. ఇయర్‌ఫోన్‌లు వినోదానికి, కమ్యూనికేషన్‌కు ఉపయోగపడతాయి. కానీ వాటిని ఎక్కువగా ఉపయోగించడం వల్ల వినికిడికి హాని కలుగుతుంది. పైన పేర్కొన్న విషయాలను దృష్టిలో ఉంచుకుని ఇయర్‌ఫోన్‌ల వినియోగాన్ని పరిమితం చేయడం ఆరోగ్యానికి మంచిది.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA, Printed at Amulya Publications and Printers Graphics, H.No:2-19/1, Thatikayala, Dharmasagar, Hanmakonda, 506151 and Published at H.No:2-19/1, Thatikayala, Dharmasag Hanmakonda, 506151.Editor: BOLLEPAKA RAJESH. RNI:TELTEL/2013/ 88710. Contact: 9493669669. Email: telanganamuchatlu.in@gmail.com.Website : www.telanganamuchatlu.in